Licensed to post without Prepayment No. J/Nellore/003/12-14 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03 నెల్లూరు, 25.10.2013, శుక్రవారం సంపుటి : 33 సంచిక : 21 పేజీలు : 16, వెల : ₹ 4




ISO 9001-2008

Dr. A.Swaroop Kumar Reddy, M.D.S.,
Professor - Department of Conservative Dentistry
Specialist - Cosmetic, Lasers & Implant Dentistry

CARE SUPER SPECIALITY DENTAL HOSPITAL
16-1/72, Pogathota, Nellore -524 001, (A.P.)
Ph: 0861-2303300, 6555555


Reimbursement Facility For
State Government, APSPDCL & SHAR Employees


# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి

www.lawyerteluguweekly.com

## రాష్ట్రపతే... ఇక రాష్ట్రానికి గతి



- హస్తిన నుండి హైదరాబాద్ రానున్న రాష్ట్ర విభజన బిల్లు
- చివరి ప్రయత్నంగా హైదరాబాద్ నుండి ఢిల్లీ చేరిన సీమాంధ్రనేతలు

ఒక తెలుగుసినిమాలో సన్నివేశమిది...

ఒక వ్యక్తి డబ్బు సంచితో నడిచి వెళుతుంటాడు... అతడిని చంపి డబ్బు దోచుకోవడానికి దొంగలు వెంటపడతారు. ఆ వ్యక్తి రక్షించమని చాలా మందిని వేడుకుంటాడు. కాని దొంగల భయంతో ఎవరూ అతనిని కాపాడలేరు. ఆఖరకు సొంత మనుషులు కూడా అతనిని పట్టించుకోరు. చివరిదశలో ఇక తన ప్రాణాలు పోవడం ఖాయమనుకున్న స్థితిలో... దేవుడా నన్ను రక్షించే దిక్కు లేదా... అని బిగ్గరగా అరుస్తాడు. ఆ క్షణంలో అతనికి ఎదురుగా హీరో ప్రత్యక్షమవుతాడు. దొంగలను ఒంటి చేత్తో చీల్చిచెండాడి ఆ వ్యక్తిని రక్షిస్తాడు. ఇది రీల్‌లైఫ్!

ఇప్పుడు రియల్ లైఫ్‌లో కూడా సీమాంధ్ర పరిస్థితి ఇలాగే ఉంది. కాంగ్రెస్ అధిష్టానం, తెలంగాణ నేతలు అనే రౌడీలు సీమాంధ్ర అనే వ్యక్తిని చంపి ఉన్నదంతా దోచుకోవడానికి రాష్ట్ర విభజన పేరుతో తరుము తున్నారు. సీమాంధ్రుడు రక్షించమంటూ అందరినీ వేడుకున్నాడు. జాతీయపార్టీలు స్పందించ లేదు... ప్రాంతీయపార్టీలూ కనికరించలేదు... సొంతవాళ్ళు అనుకున్న సీమాంధ్ర కేంద్ర మంత్రులు, ఎంపీలు కూడా రక్షించడానికి ముందుకురాలేదు. ఇక చనిపోవడం ఖాయమను కున్న పరిస్థితుల్లో దేవుడా నన్ను రక్షించు అని సీమాంధ్రుడు బిగ్గరగా అరవనున్నాడు. సీమాంధ్రుడిని రక్షించగల దేవుడి రూపంలో వున్నది భారత (మిగతా 14వ పేజీలో)

## శుభవేడుకలతో ప్రారంభమైన శుభవేదిక

(వివరాలు 7, 8, 9 & 10 పేజీలలో)

### ఆనందోత్సాహాలతో విపిఆర్ కన్వెన్షన్‌సెంటర్ పరిచయోత్సవం



19వ తేదీ దేవదేవుని 'కల్యాణోత్సవం'



23వ తేదీ డ్రమ్స్ శివమణి 'సుమధురసంగీతలహరి'



24వ తేదీ ఎస్.పి.బాలు కుటుంబంచే 'స్వరనీరాజనం'


ఆస్కా ఎన్నికలు 27.10.2013
(మధ్యాహ్నం 2గం॥ల నుండి సాయంత్రం 8గం॥ల వరకు)





శ్రీ వేంకటేశ్వరుని & షిర్డి సాయిబాబా
కొండంత ఆశీస్సులతో
"కార్యదర్శి"గా స్వతంత్ర అభ్యర్థినై పోటీ చేస్తున్న నన్ను



ఆదరించి మీ ఓటు వేసి, కూటమి(Panel)లో ఉన్నా, స్వతంత్ర అభ్యర్థి అయినా అర్హుడైనవానికే తప్పక ఓటు వేస్తారని సభ్యులందరు ఋజువు చేసి, నాకు పరిపూర్ణమైన విజయాన్ని చేకూరుస్తారని ఆశిస్తూ...

మీ
జె.కె.రెడ్డి FCA
LMR 262



థ్యాంక్స్!

మా ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన కస్టమర్ దేవుళ్ళకు, అతిథులకు సింహపురివాసులకు కృతజ్ఞతలు...



ప్రారంభోత్సవ ఆఫర్
అక్టోబర్ 23 నుంచి 27 వరకు
మీ షాపింగ్ అంతా ఉచితమే!!
ప్రతి రూ.1000 కొనుగోలుపై
రూ.100 విలువ చేసే 10 గిఫ్ట్ కూపన్‌లు

సెల్లార్ : పార్కింగ్ గ్రౌండ్‌ఫ్లోర్ : సింథటిక్స్, లో ఫ్యాన్సీ, లేడీస్ యాక్సెసరీస్, కాస్మొటిక్స్, 1గ్రామ్ జ్యూయలరీ
ఫస్ట్‌ఫ్లోర్ : పట్టు, డిజైనర్, హై ఫ్యాన్సీ, హ్యాండ్‌లూమ్స్
సెకండ్ ఫ్లోర్ : మెన్స్ రెడీమేడ్స్, టెక్స్‌టైల్స్
థర్డ్ ఫ్లోర్ : జెన్స్‌వేర్స్, కిడ్స్, డ్రెస్‌మెటీరియల్స్, పంజాబీస్, గాగ్రాస్, వెస్ట్రన్‌వేర్

శుభమస్తు షాపింగ్‌మాల్
అందరికీ.. అన్నివేళల...
వి.ఆర్.సి. సెంటర్, జి.టి.రోడ్డు, నెల్లూరు. ఫోన్:0861-2359597,98.

PDF Compressor Free Version



• సీమాంధ్రను

# సింగపూర్ చేస్తుందట!

## ఎగిరి గంతేసి పనబాకకు జైకొట్టి పండుగ చేసుకొందామా?



గంజినీళ్ళకు గతిలేదు గాని పెరుగుకు చీటీ ఇచ్చాడట ఒకడు... కేంద్రమంత్రి పనబాక లక్ష్మీ యవ్వారం కూడా ఇలాగే వుంది. ఇన్నేళ్లు కష్టపడి సంపాదించుకున్నవి రాష్ట్ర విభజనతో పోతున్నాయని సీమాంధ్రులు బాధపడుతుంటే, అవి పోతే పోనీయండి... సీమాంధ్రను సింగపూర్‌లాగా మార్చే ప్లాన్ మా వద్ద ఉందంటుంది పనబాక లక్ష్మి. ఇదెలా వుందంటే ఆకాశంలో మబ్బులను చూసి బిందెలోని నీటిని ఒలక బోసుకున్నట్లుగా వుంది.

సీమాంధ్రను సింగపూర్ మాదిరిగా మార్చడానికి పనబాక లక్ష్మి వద్ద వున్న స్కీమేంటి? అల్లాఉద్దీన్ అద్భుత దీపమేమైనా ఉందా? కామధేనువు, కల్పవృక్షం వంటి అవకాశాలేమైనా ఉన్నాయా? ఇప్పటికిప్పుడు సీమాంధ్రను సింగపూర్ చేయడానికి పనబాకకు వున్న అవకాశాలేమిటి? సాధ్యాసాధ్యాలేమిటి? కేంద్రంలోని యూపిఏ ప్రభుత్వం ఈ పదేళ్లలో ఎన్ని ప్రాంతాలను సింగపూర్‌గా మార్చింది. మచ్చుకు ఒక్క ప్రాంతాన్నయినా ఆ విధంగా అభివృద్ధి చేసి ఉన్నారా? పదేళ్లలో చేయని పనిని ఈ నాలుగు నెలల్లో చేస్తారంట.. పనబాక లక్ష్మి చెబితే చెవిలో పూలు పెట్టుకుని సీమాంధ్రులు వినాలా?

ఎన్డీఏ హయాంలో ఉత్తరాఖండ్, జార్ఖండ్, ఛత్తీష్‌గఢ్ రాష్ట్రాలను ఏర్పాటు చేసారు. ఇంతవరకు ఆ రాష్ట్రాల్లో ప్రభుత్వ కార్యాలయాలు అద్దెభవనాల్లో నడుస్తున్నాయి. సొంత భవనాలకు దిక్కులేదు. రిటైర్డ్ ఉద్యోగులు సగం పింఛన్‌లే తీసుకుంటున్నారు. కలెక్టర్‌లు

(మిగతా 14వ పేజీలో)



పెంచలయ్య •

# పార్టీ మారాడు

## అల్లుడికి బాసటగా మామ! నెలవలకు చెక్ పెట్టినట్లేనా?

నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డికి వీరవిధేయుడు, కాంగ్రెస్ అభిమాని, మాజీమంత్రి పెసల పెంచలయ్య కాంగ్రెస్‌ను వీడాడు. వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరాడు. ఆయన కాంగ్రెస్‌ను వీడడం అనేది ఊహించని పరిణామం. రాజకీయాల్లో ఎన్ని ఒడిదుడుకులెదురైనా ఆయన ఇంతవరకు పదవులిచ్చిన కాంగ్రెస్‌ను, అందుకు దారిచూపిన నేదురుమల్లిని వదిలి పోలేదు. అయితే గత రెండుదఫాలుగా కాంగ్రెస్‌లో ఆయనకు అన్యాయం జరుగుతూ వచ్చింది.

దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన పెంచలయ్య పార్టీని మార్చే అవకాశం కోసం ఎదురుచూస్తూ వచ్చాడు. సీమాంధ్రలో కాంగ్రెస్‌పార్టీ పూర్తిగా భూస్థాపితమవుతున్న కాలమిది. ఆయనకు పార్టీ మారడానికి ఇంత కంటే మంచి టైం ఏముంటుంది. అందుకే జెండా ఎత్తేసాడు. కాంగ్రెస్ చొక్కా విప్పేసాడు. వైకాపా జెండా తగిలించాడు.

జిల్లా పౌరసంబంధ శాఖాధికారిగా పని చేస్తుండిన పెంచలయ్యను నేదురుమల్లే రాజకీయాల్లోకి తీసుకువచ్చాడు. తొలుత తిరుపతి ఎంపీని చేసాడు. 1989లో సూళ్ళూరుపేట కాంగ్రెస్ అభ్యర్థిగా టిక్కెట్ ఇప్పించాడు. ఆ ఎన్నికల్లో పెంచలయ్య గెలిచాడు. నేదురుమల్లి ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో పెంచలయ్య సమాచారశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించాడు. 1994, 99 ఎన్నికల్లో పెంచలయ్య ఓడిపోయాడు. 2004 ఎన్నికల్లో నెలవల సుబ్రహ్మణ్యం, 2009ఎన్నికల్లో పిన్నమాల సరస్వతి

(మిగతా 14వ పేజీలో)



# చేరుతున్న కొత్త నీరు

• ఆందోళనలో పాతవారు

ఎంకి పెళ్ళి సుబ్బి చావుకొచ్చిందన్నట్లుగా వుంది రాష్ట్ర విభజన వ్యవహారం. తెలంగాణ ప్రకటన తర్వాత సీమాంధ్రలో కాంగ్రెస్‌పార్టీ పూర్తిగా పతనమయ్యే పరిస్థితులు ఉత్పన్నం కావడంతో ఆ పార్టీ నాయకులు రక్షణదారులు వెదుక్కుంటున్నారు.

ఈ పరంపరలో కాంగ్రెస్ నుండి బయటకు పోవాలనుకునే వారు ముందుగా ఎంచుకుంటున్నది వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీనే! కొత్తనేతలు వైకాపాలోకి క్యూ కడుతుండడంతో తమకు ఎక్కడ ఎసరుపెడతారోనని ఆ పార్టీలోని పాతనేతలు ఆందోళన చెందుతున్నారు.

రాష్ట్ర విభజన ప్రకటనకు పూర్వమే రాష్ట్రంలో జగన్ ప్రభావం బలంగా వుంది. వై.యస్ సానుభూతి బాగానే వుంది. వైకాపా సీటు తెచ్చుకుంటే చాలు, ఆ గాలిలో ఇట్టే గెలిచిపోతారనే ప్రచారం ఉండింది. ఇదే అదనుగా రాష్ట్ర వ్యాప్తంగా కూడా చాలామంది నాయకులు కాంగ్రెస్, తెలుగుదేశంలను వదిలేసి వైకాపాలో చేరిపోయారు. వీరంతా కూడా రాష్ట్ర విభజనను ఊహించనివారే! ఇతర పార్టీల నుండి నాయకుల కంటే కార్యకర్తలే ఎక్కువగా రావాలనుకున్నాడు జగన్. ఆ విధంగానే ప్రోత్సహించాడు. నేతలు రావాలని ఆయనెప్పుడూ కోరుకోలేదు. ముందుగా వచ్చి ఆయా నియోజకవర్గాలలో పనిచేస్తున్న వారికే ప్రాధాన్యతనివ్వాలనే ఉద్దేశ్యంతో వారినే నియోజకవర్గ సమన్వయకర్తలుగా నియమించడం జరిగింది. రేపు ఎన్నికల్లో సీట్లు కూడా వీరికే అనే అభిప్రాయం వుంది.

అయితే రాష్ట్ర విభజన పరిణామం ఎవరూ వూహించలేదు. మరీ ముఖ్యంగా సీమాంధ్ర కాంగ్రెస్ నాయకులు. తెలంగాణ ప్రకటనతో సీమాంధ్రలో కాంగ్రెస్ తరపున పోటీచేస్తే డిపాజిట్లు కూడా వచ్చే పరిస్థితిలేదు. దీంతో కాంగ్రెస్ నుండి పెద్దపెద్ద నాయకులే వైకాపావైపు వస్తున్నారు. మన జిల్లాలో కూడా ఇదే పరిస్థితి. దీంతో ఆయా నియోజకవర్గాల సీట్లు మాకే అనే ధీమాతో వున్న సమన్వయకర్తలు డోలాయమానంలో పడుతున్నారు.




# సింహపురి ఎక్స్‌ప్రెస్

▶ సీమాంధ్రలో అభివృద్ధి రాజధానిగా నెల్లూరు

ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ తర్వాత అభివృద్ధికి గాని, ఆధునీకతకుగాని పెట్టిందిపేరు నెల్లూరు. హైదరాబాద్‌లో నెల్లూరీయులు ఎలాంటి ఉన్నతస్థానాలలో వున్నారో చూస్తూనేవున్నాం. ఉద్యోగులు గాని, వ్యాపారులుగాని, పారిశ్రామికవేత్తలు గాని రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత అమితంగా ఇష్టపడేది నెల్లూరునే!

రేపు రాష్ట్రం చీలి హైదరాబాద్ తెలంగాణకు పోతే నెల్లూరుజిల్లా భవిష్యత్ ఏ విధంగా వుండబోతుందన్నది ప్రధాన ప్రశ్న. హైదరాబాద్‌లో వున్న నెల్లూరుజిల్లా పారిశ్రామికవేత్తలు, వ్యాపారులందరూ తమ సొంత జిల్లాలో పెట్టుబడులు పెడితే సింహపురిని సింగపూర్‌గా ప్రభుత్వం కాదు, మనమే తయారుచేసుకోవచ్చు. సీమాంధ్రకు రాజధాని ఎక్కడ వచ్చినా, ఈ రాష్ట్రంలో నెల్లూరుజిల్లాది కీలకపాత్ర కాబోతుంది. నెల్లూరుజిల్లా పరిశ్రమల కేంద్రంగా మారబోతుంది. సీమాంధ్రకు రాజధాని ఎక్కడైనా ఒంగోలు - విజయవాడల మధ్యనే వుండేదానికి ఎక్కువ అవకాశముంది. ఇది సీమాంధ్రకు మధ్య ప్రాంతం. నెల్లూరుజిల్లాకు రాజధాని అవకాశాలు లేవుగాని, రాజధాని ఎక్కడ వచ్చినా దాని ప్రభావం నెల్లూరుజిల్లా మీద వుంటుంది. రోడ్డు, రైల్వే రవాణాతో పాటు జిల్లాలో నెలకొల్పబడుతున్న రెండు ప్రధాన సీపోర్ట్‌లు పారిశ్రామికప్రగతికి కేంద్రబిందువు కాబోతున్నాయి. కృష్ణపట్నంపోర్టులో ఇప్పటికే ఎగుమతులు, దిగుమతులు జరుగుతున్నాయి. పోర్టులో రెండోదశ క్రింద మరో 11బెర్తుల నిర్మాణం మొదలయ్యింది. వాకాడు మండలం దుగరాజపట్నం వద్ద 7600కోట్ల అంచనాతో కేంద్రప్రభుత్వం దేశంలోనే అతిపెద్ద ఓడరేవును నిర్మించతలపెట్టింది. ఈ ఓడరేవు ద్వారా భారీ పరిశ్రమలు జిల్లాకు వచ్చే అవకాశాలున్నాయి. జిల్లాలోని తీరప్రాంతమంతా ఇండస్ట్రియల్ కారిడార్‌గా మారే అవకాశముంది. ఇప్పటికే పారిశ్రామికవాడలకు వేలాది ఎకరాల భూములు కేటాయించి వున్నారు. కావలి-నెల్లూరుల మధ్య కిసాన్‌సెజ్‌కు, ఎయిర్‌పోర్టు నిర్మాణానికి వేలాది ఎకరాల భూమి వుంది. ఈ భూములన్నింటినీ కూడా పారిశ్రామిక ప్రగతి కోసం ఉపయోగించుకునే అవకాశాలున్నాయి.


అమ్మ ఫర్నిచర్ మాల్
మినిబైపాస్‌రోడ్, నెల్లూరు.
• సరికొత్త ప్రపంచస్థాయి మోడల్స్
• ఇంపోర్టెడ్ & ఇండియా ఫర్నిచర్
ఫైనాన్స్ సదుపాయము, ఆదివారం షాపు గలదు.

HOUSE FOR RENT
INDEPENDENT DUPLEX BUNGALOW with 5400Sq.ft living area containing 4 Bedrooms, Servants Quarter, Car Parking and Lawn etc., centrally located at D.No. 23-3-336, Tekkemitta, Beside Chiranjeevi Apartment, NELLORE - 3 is readily available for rent.
For Details: 098842 34556.





# తమిళతంబీలకు తన్నీ కష్టమే!

▶ తమిళపార్టీలను కలవనున్న జిల్లా ఇరిగేషన్ అధికారులు

కేంద్రప్రభుత్వం రాష్ట్ర విభజనకు పూనుకున్న నేపథ్యంలో ఈ రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచేందుకు ఉద్యోగసంఘాలు సైతం తమ ప్రయత్నాలను ముమ్మరం చేయడం తెలిసిందే! ఈ పరంపరలో జాతీయ, ప్రాంతీయపార్టీల మద్దతు కూడగట్టేందుకు ఉద్యోగసంఘాలు నడుంకట్టాయి.

పలు పార్టీల నేతలను కలవడానికి ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు. ముఖ్యంగా తమిళనాడులోని రెండు ప్రధానపార్టీలైన అన్నాడిఎంకె, డిఎంకె అధినేతలను కలిసి రాష్ట్ర విభజన సమస్యను కూలంకుషంగా వివరించబోతున్నారు. ఇందులో నెల్లూరుజిల్లాకు చెందిన ఇరిగేషన్, తెలుగుగంగ అధికారులు కూడా ప్రధాన పాత్ర పోషించనున్నారు. రాష్ట్ర విభజన జరిగితే సీమాంధ్ర, తెలంగాణలు నష్టపోతాయి. అలాగే తమిళనాడుకు కూడా నష్టం పొంచివుంది. అదెలాగో మన ఇరిగేషన్ అధికారులు జయలలిత, కరుణానిధి, స్టాలిన్ వంటి నేతలను కలిసి వివరించనున్నారు.

చెన్నైకి తాగునీళ్ళు అందించేది మన కండ్లేరు రిజర్వాయర్ నుండే. కండ్లేరు, పూండి కాలువ ద్వారా పూండి రిజర్వాయర్‌కు ప్రతి ఏటా 6టీఎంసీల నీటిని విడుదల చేస్తున్నాం. ఈ నీటితోనే చెన్నై నగరవాసుల దాహం తీరుతుంది. ఈ నీటితోనే చెన్నైలోని అన్ని పరిశ్రమలూ నడుస్తున్నాయి. 1984లో స్వర్గీయ ఇందిరా గాంధీ సమక్షంలో స్వర్గీయు ఎన్టీఆర్, ఎంజిఆర్‌ల మధ్య తెలుగు గంగ పథకంలో భాగంగా చెన్నైకి తాగునీటిని అందించే ఒప్పందం కుదిరింది. దీనికి తమిళనాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నిధులు చెల్లిస్తుంది. అప్పటినుండి కూడా శ్రీశైలం రిజర్వాయర్ నుండి కృష్ణా నీటిని సోమశిలకు, అక్కడనుండి కండ్లేరుకు తరలించి, కె.పి.కెనాల్ ద్వారా పూండి రిజర్వాయర్‌కు నీటిని తరలించడం జరుగుతుంది. రేపు రాష్ట్ర విభజన జరిగితే సీమాంధ్ర, తెలంగాణల మధ్యే జలం వివాదాలు ఉత్పన్నమయ్యే అవకాశముంది. శ్రీశైలం జలాలను వాడుకోవడానికి ఇరు ప్రాంతాలు పోటీ పడతాయి.

(మిగతా 14వ పేజీలో)

PDF Compressor Free Version



# జోరువానలో... నీటిపోరు

- కండలేరు నీటి తరలింపుపై టిడిపి ఆందోళన
- కలెక్టర్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత
- దేశం నాయకులు - పోలీసుల వాగ్వాదం - తోపులాట



వాగ్యుద్ధానికి దిగిన కాంగ్రెస్, దేశం సభ్యులు

సోమశిల జలాలు కండలేరు ద్వారా చిత్తూరుకు 6.61టిఎంసీలు తరలించేందుకు ప్రభుత్వం జీఓ విడుదలచేయడంతో నీటిపోరు మొదలయ్యింది. అక్రమంగా నీటి తరలింపుకు ప్రయత్నిస్తున్నారంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్రమంత్రి ఆనం రామనారాయణరెడ్డికి వినతిపత్రం ఇచ్చేందుకు సోమవారం నెల్లూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు బీద రవిచంద్ర ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కలెక్టరేట్ వద్దకు చేరుకున్నారు. దీంతో నగర డిఎస్పీ, 5వనగర సిఐ, సిబ్బంది గేటు దగ్గర వారిని అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్తతకు దారితీసింది తోపులాట, పెనుగులాట జరిగింది. తాము ప్రజాప్రతినిధులమని మంత్రిని కలిసేందుకు వెళ్తున్నామని టిడిపి నాయకులు తెలిపినా పోలీసులు వెళ్లేందుకు వీల్లేదంటూ అడ్డగించారు. ఈ నేపథ్యంలో పోలీసులు, నాయకుల చొక్కాపట్టుకుని తోసేయడంతో అదుపుతప్పి బీద రవిచంద్ర కిందపడిపోయారు. ఇది తెలుసుకున్న రాష్ట్ర టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నాయకులు కిలారి వెంకటస్వామినాయుడు, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కార్యకర్తలు సంఘటనాస్థలానికి చేరుకుని ఏ విధంగా అడ్డుకుంటారని పోలీసులను నిలదీశారు. ఒక పార్టీ జిల్లా అధ్యక్షుడిపై దురుసుగా ప్రవర్తించడం ఏమిటంటూ ధ్వజమెత్తారు. అనంతరం లోపలికి గేటు తోసుకుని వెళ్ళేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అక్కడకు చేరుకున్న టిడిపి ఎమ్మెల్యేలు బీద మస్తాన్‌రావు, కురుగొండ్ల రామకృష్ణ, పరసా రత్నం, బల్లి దుర్గాప్రసాద్‌రావులు పోలీసుల విధానం సరికాదన్నారు. తీవ్ర నిరసన వ్యక్తంచేశారు. అనంతరం పోలీసులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, బీద రవిచంద్ర, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కిలారి వెంకటస్వామినాయుడు, ఎమ్మెల్యేలను ఐఏబీ సమావేశం జరుగుతున్న గోల్డెన్ జూబ్లీ హాలు వరకు వెళ్ళాలని అనుమతించారు. హాలుగేటు వద్దకే మంత్రి ఆనం వచ్చి వినతిపత్రం ఇవ్వాలని కోరారు. టిడిపి నాయకులు సమావేశంలోకి వచ్చి కండలేరుపై విన్నవిస్తామన్నారు.

ఎమ్మెల్యేలకు మాత్రమే అనుమతి వుందని, మిగతా వారు ఏదైనా వుంటే ఇక్కడే ఇవ్వాలని కోరగా వారంతా విజ్ఞాపన పత్రం ఇవ్వకుండానే వెనుతిరిగారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు కలెక్టరేట్ గేటు వద్ద బైఠాయించి ఆందోళన నిర్వహించారు. అక్కడికి చేరుకొన్న సోమిరెడ్డి మాట్లాడుతూ సోమశిల జలాల తరలింపుపై విడుదలచేసిన జీఓను వెంటనే రద్దుచేయాలన్నారు. పోలీసులను పెట్టి సభకు రాకుండా అడ్డుకోవడం తగదన్నారు. బీద రవిచంద్ర మాట్లాడుతూ తమపై దాడుల చేయడం తగదని ఇటువంటి వైఖరికి తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందన్నారు. పోలీసుల పాలన ద్వారా రైతులను అణచివేయాలని చూస్తే కాంగ్రెస్‌పార్టీని ప్రజలు భూస్థాపితం చేస్తారన్నారు.

# సమైక్య శంఖారావంకు తరలిరండి



వైయస్సార్‌సిపి ఆధ్వర్యంలో ఈనెల 26వతేదీ హైదరాబాద్ ఎల్‌బి స్టేడియంలో నిర్వహిస్తున్న సమైక్య శంఖారావం సభను విజయవంతం చేయాలని వైయస్సార్‌సిపి సీఈసీ సభ్యుడు, సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తమ స్వగృహంలో విలేకర్లతో మాట్లాడుతూ మూడునెలలుగా ఉద్యోగులు, కార్మికులు, విద్యార్థులు, ప్రజలు సమైక్యాంధ్ర కోసం ఉద్యమిస్తున్నా కేంద్ర ప్రభుత్వం, కాంగ్రెస్‌పార్టీ ఏమాత్రం స్పందించకపోవడం దారుణమన్నారు. జీతంపై ఆధారపడి జీవిస్తున్న చిరుద్యోగులు అన్నీ వదులుకొని రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచేందుకు ఉద్యమించారన్నారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ద్వంద్వ వైఖరి రెండు కళ్ల సిద్ధాంతంతో సీమాంధ్రకు తీరని ద్రోహం చేసారన్నారు. రాష్ట్ర విభజన కోసం లేఖ ఇచ్చిన బాబు ఇప్పుడు సమన్యాయమంటూ దొంగ నాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర విభజనవల్ల జరిగే కష్టాలు, నష్టాలు తెలియజేస్తూ రాష్ట్రం సమైక్యంగా ఉండేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకే వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ సమైక్య శంఖారావం సభను నిర్వహిస్తోందన్నారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి వరప్రసాద్, నెల్లూరు నగర, వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్తలు అనిల్‌కుమార్‌యాదవ్ కొమ్మి లక్ష్మయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.






# ఆధునిక వస్త్ర నిలయం... "శుభమస్తు"



ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకా, ప్రణీత, భానుశ్రీ, ప్రొప్రైటర్ బయ్యా శ్రీనివాసులు

నెల్లూరులో పట్టుచీరలు కొనాలంటే ఎవరికైనా ముందుగా గుర్తొచ్చే పేరు న్యూరాజ్యలక్ష్మి హాల్. నెల్లూరులో ఎన్నో షాపింగ్‌మాల్స్ వచ్చినా నాణ్యమైన, మన్నికైన పట్టుచీరలు కొనాలంటే పెళ్లివాళ్లైనా, మహిళలైనా చిన్నబజారులోని న్యూరాజ్యలక్ష్మిహాల్‌కు వెళుతుంటారు. నాలుగు దశాబ్దాల వస్త్రవ్యాపార అనుభవంతో న్యూరాజ్యలక్ష్మిహాల్ అధినేతలు బయ్యా వెంకట రమణయ్య, వారి కుమారులు బయ్యా శ్రీనివాసులు, బయ్యా వెంకట రవికుమార్‌లు నెల్లూరు వి.ఆర్.సి. సెంటర్‌లో వస్త్రప్రియులకు మరింత చేరువలో 'శుభమస్తు' షాపింగ్‌మాల్‌ను అత్యాధునికంగా నిర్మించారు. శుభమస్తు షాపింగ్‌మాల్‌ను 23వ తేదీ బుధవారం 'అత్తారింటికి దారేది' సినిమాలో తన నటనాభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న నటి ప్రణీత ప్రారంభించారు. ప్రణీతను చూడడానికి వచ్చిన జనంతో ఈ ప్రాంతం కిక్కిరిసిపోయింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి, నగర ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, మాజీమేయర్ భానుశ్రీ, 'జాగృతి' పత్రిక సంపాదకులు డాక్టర్ వి.విజయసారథి తదితరులు పాల్గొన్నారు. 25వేల చదరపు అడుగుల్లో ఈ షాపింగ్‌మాల్‌ను అత్యంత సుందరంగా నిర్మించి నెల్లూరుకు కానుకగా అందించిన బయ్యా రమణయ్యకు వారి కుమారులకు 'లాయర్' అభినందనలు.

# రాష్ట్ర పోలీసుసంఘ గౌరవ అధ్యక్షుడిగా గంగాధర్



రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా నెల్లూరు జిల్లా కోవూరు ఎస్సై మూర్తి గంగాధర్, రాష్ట్ర కోఆప్షన్ సభ్యుడిగా మనుబోలు ఏఎస్‌ఐ బి.శివప్రకాష్‌ను రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం కార్యాలయంలో బుధవారం ఎన్నుకున్నారు. వీరిని రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం నాయకులు ఎన్నుకున్నారు. గతంలో గంగాధర్ జిల్లా అధ్యక్షుడిగా రాష్ట్ర కోశాధికారిగా పనిచేశారు. సిబ్బంది సంక్షేమానికి గంగాధర్ ఎంతో కృషిచేసివున్నారని పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దిపాటి ప్రసాద్‌రావు తెలిపారు. వీరి ఎన్నికపై పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపిరెడ్డి, కార్యదర్శి వివేకానంద హర్షం వ్యక్తంచేశారు.


శుభాకాంక్షలు


మాకు అత్యంత ఆప్తులు, సన్నిహితులు
శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు
నెల్లూరు జిల్లాకే తలమానికంగా
శుభకార్యాలు నిర్వహించుకొనే వారికి ఒక వరంగా నిర్మించిన
అందమైన వేదిక, అద్భుతమైన కానుక




VPR కన్వెన్షన్ సెంటర్‌ను
శుభకార్యాలతో ప్రారంభించి
ప్రజలకు అంకితం చేసిన శుభసందర్భంగా
మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

జిపిఆర్ గ్రాండ్
మినీబైపాస్ రోడ్, నెల్లూరు.

వైష్ణవి ఇంజనీర్స్
నెల్లూరు.




## ఎమ్మెల్యే వైఖరి బాగాలేదు

సీనియర్ శాసనసభ్యులు ఆనం వివేకానందరెడ్డి అనుసరిస్తున్న వైఖరి ఏం బాగుండడం లేదు. శాసనాలను తయారుచేసే శాసన సభ్యులే వాటి విధివిధానాలను తుంగలో తొక్కివేయకూడదు. నిబంధనలకు అనుగుణంగా పని చేసే అధికారులపై తమ ప్రతాపం చూపడం కంచె చేను మేసినట్లుగా వుంది. మెడికల్ కాలేజీ శంకు స్థాపన శిలాఫలకంపై కేంద్రమంత్రి పనబాక లక్ష్మి పేరు లేకపోతే ఎవరూ స్పందించలేదు. రోడ్డు శంకుస్థాపన శిలాఫలకంపై మాజీమేయర్ పేరు లేకపోతే ముగ్గురు కార్పొరేషన్ అధికారులపై చర్య తీసుకోవడం విడ్డూరం.

వి. శ్రీనివాసులు,
శ్రీరాములు, ముంగమూరు.

## మీసాలకు సంపెంగనూనె!

రాజస్థాన్‌లో ఒక బహిరంగ సభలో కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ మాట్లాడుతూ పేద లకు ఉచిత విమాన సౌకర్యం కల్పిస్తానని ఉచితసలహా ఇచ్చాడు. మింగటానికి మెతుకులేని వారికి సంపెంగనూనె కావాలా? ఔరా! రాహుల్ లాంటి గొప్పవ్యక్తికి ప్రధాని పదవి రావాలని రాష్ట్రాన్ని చీల్చి చెండాడాలా?

కురుగూరు రంగనాథం,
నెల్లూరు.

## ఆటోలను నియంత్రించండి

నెల్లూరు పట్టణంలో ట్రాఫిక్‌కు ప్రధానకారణం ఆటోలే! వాటిని నియంత్రించాలి. ఆటో పక్కన ఆటో వెళ్లకుండా చేస్తే చాలు.

జి. ప్రభాకర్, నెల్లూరు.

## ఈ పాపం శాశ్వతం

తన కొడుకు రాహుల్‌గాంధీని ప్రధానిగా చూడాలనే తలంపుతో సోనియాగాంధీ రాష్ట్ర విభజనకు పూనుకుంది. రాహుల్ ముఖాన ప్రధాని అయ్యే తలరాతే వుంటే ఇవన్నీ కూడా చేయబల్లేదు. అర్హత లేనప్పుడు దేశంలోని రాష్ట్రాలన్నింటినీ చీల్చినా అతను ప్రధాని కాలేడు. అయినా కొడుకు మురిపెం తీర్చు కోవడానికి కోట్లాదిమంది ప్రజలను బాధ పెట్టడమేమిటి? మన దరిద్రం కాకపోతే...!

బి.సి. కేశవరెడ్డి, నాయుడుపేట.

# 'ప్రభా'తం

కులాలు, మతాలు, ప్రాంతీయతత్వాలు లేని సమసమాజ స్థాపన కోసం ఎందరో మహానుభావులు కలలుకన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ప్రజలందరికీ సమన హక్కులు, సమాన అభివృద్ధి ఫలాలు అందాలనే ఆకాంక్షతో రాజ్యాంగాన్నే ఆ దిశగా రూపొందించారు. అణగారిన కులాల అభివృద్ధికి పెద్దపీట వేశారు. ప్రాంతీయ అసమానతలు నిర్మూలించడానికి ప్రత్యేక ప్రణాళికలు చేపట్టారు. ఆరు దశాబ్దాలుగా ఈ దిశగా కృషి జరుగుతూనే వుంది. మరి ఫలితాలు ఎంత ఘనంగా వున్నాయి? ఈ ప్రశ్నకు సమాధానం చాలా కటువుగా వుంటుంది. ఎందుకంటే ఈ దిశగా చేసిన కృషి కొండంతయితే సాధించిన ఫలితం గోరంత.

దేశంలో కుల అంతరాలు తీవ్రమవుతున్నాయి. ప్రతి కులానికి ఒక సంఘం వుంది. మత విద్వేషాలు పెరుగుతున్నాయి. ప్రాంతీయతత్వాలు ఎక్కువవుతున్నాయి. అయితే ఇవి ప్రజలు స్వచ్ఛందంగా పెంచుకుంటున్న భావోద్వేగాలు కావు, ఓట్ల కోసం రాజకీయ పార్టీలు పెంచి పోషిస్తున్న దుస్సంప్రదాయాలు.

దేశంలో ఎక్కువ రాష్ట్రాలలో ప్రజలు కులాలవారీగా విడిపోయారు. ఒక్కో పార్టీ ఒక్కో కులానికి ప్రతినిధిగా వ్యవహరిస్తుండడం చూస్తున్నాం. ఇక జాతీయపార్టీలుగా చెప్పుకునే కాంగ్రెస్, బీజేపీలు మతపరమైన ఓట్ల బ్యాంకులకు గొడుగు పట్టడం చూస్తూనే వున్నాం. కులాలు, మతాలతో పాటు ప్రాంతీయతత్వం కూడా జాతీయ స్ఫూర్తికి ప్రమాదకరంగా మారుతుంది.

ఇప్పుడు భారత ప్రజాస్వామ్య విధానానికి ప్రాంతీయతత్వం పెను సవాల్‌గా మారబోతుంది. భారత రాజకీయ వ్యవస్థలో జాతీయత అనే అంశానికి పెద్దప్రమాదం పొంచివుంది. కేంద్రరాజకీయాలలో జాతీయ భావం కనుమరుగవుతూ ప్రాంతీయభావాలు ప్రాధాన్యత సంతరించుకుంటున్నాయి. ప్రాంతీయ సంకుచిత ఆలోచనలే దేశ రాజకీయాన్ని శాసించబోతున్నాయి.

దేశ రాజకీయాల్లో జాతీయ పక్షాలైన కాంగ్రెస్, బీజేపీ, వామపక్షాలు, జనతాదళ్ వంటివి బలహీనపడ్డాయి. దేశాన్ని 50ఏళ్లకంటే ఎక్కువగా ఏలిన కాంగ్రెస్‌పార్టీ కూడా జాతీయ స్థాయి నుండి క్రమంగా ప్రాంతీయ స్థాయికి దిగజారడం చూస్తున్నాం. కేంద్రంలో ఏక పార్టీ పాలన పి.వి.నరసింహారావు కాలంతోనే అంతమైంది. బహుళపార్టీల కూటములే ఇప్పుడు అధికారంలోకి రాగలుగుతున్నాయి. కేంద్రంలో అధికారం కోసం కలలుగనే కాంగ్రెస్, బీజేపీ వంటి జాతీయ పార్టీలకు కూడా ప్రాంతీయపార్టీలే దిక్కవుతున్నాయి. ప్రాంతీయపార్టీల మద్దతుతో కేంద్రంలో ప్రభుత్వాన్ని నడిపే పార్టీలు ఆ ప్రాంతీయపార్టీ చేతుల్లో కీలుబొమ్మలుగా మారుతున్నాయి. ప్రాంతీయపార్టీల ఆలోచనలకు పెద్దపీట వేస్తున్నాయి. ప్రస్తుత యుపిఏ సర్కార్‌నే ఉదాహరణగా తీసుకుందాం. కూటమిలో డిఎంకె వున్నప్పుడు కీలకమైన కేబినెట్ శాఖలను ఆ పార్టీ తీసుకుని ఆ శాఖలపరమైన ప్రాజెక్టులను తమిళనాడుకు తీసుకుపోయింది. తృణమూల్‌కాంగ్రెస్ రైల్వేశాఖను తీసుకుని రైల్వేప్రాజెక్టులన్నింటినీ పశ్చిమబెంగాల్‌కు తీసుకుపోయింది. పెద్ద రాష్ట్రాలు, పెద్ద ప్రాంతీయపార్టీలు ఇలా అభివృద్ధిని తమ రాష్ట్రాలలో కేంద్రీకరించేసుకుంటున్నాయి. ఈశాన్య రాష్ట్రాల వంటి చిన్నరాష్ట్రాలు కేంద్ర రాజకీయాలపై ప్రభావం చూపలేక అవి అభివృద్ధి ప్రాజెక్టులను సాధించుకోలేకపోతున్నాయి.

ప్రాంతీయ శక్తులు అవినీతి కుంభకోణాలపై సైతం ప్రభావం చూపిస్తున్నాయి. ఇటీవల ములాయంసింగ్ యాదవ్, మాయావతిలపై సిబిఐ కేసులు ఎత్తివేసి క్లీన్‌చిట్ ఇవ్వడంతోనే వీరి ప్రభావం అర్థమవుతుంది. కేంద్రంలో ప్రస్తుతం యుపిఏ ప్రభుత్వం మనుగడ సాగించాలంటే ఈ రెండుపార్టీల మద్దతు అవసరం. ఈ మద్దతు కోసమే యుపిఏ పెద్దలు మొదట ములాయంసింగ్ యాదవ్, మాయావతిలపై అక్రమాస్తుల కేసులు నమోదుచేసారు. దీనిపై సిబిఐ దర్యాప్తునకు ఆదేశించారు. సిబిఐ కేసులకు భయపడి వారు కుక్కినపేనుల్లా యుపిఏకు బయటనుండి మద్దతు ఇస్తూవచ్చారు. ఇన్నాళ్లు నమ్మకంగా ఉన్నందుకు యుపిఏ వారిమీద వున్న కేసులను ఎత్తివేసింది.

> ## నమ్మకం కోల్పోతున్న జాతీయం
>
> 
>
> విశాలదృక్పథం, జాతీయ స్ఫూర్తిలేని పక్షాలు కేంద్రంలో అధికారాన్ని చెలాయిస్తే ప్రాంతీయ అసమానతలు పెరగడం ఖాయం. దేశానికి ఆ విధమైన రాజకీయ గండం పొంచివుంది. పదేళ్లపాలనతో కాంగ్రెస్ గబ్బుపట్టిపోయింది. మళ్లీ ఆ పార్టీకి అధికార మప్పగించడమంటే జనం తమ నెత్తిన తాము మట్టి చల్లుకోవడమే.

విశాలదృక్పథం, జాతీయస్ఫూర్తి లేని పక్షాలు కేంద్రంలో అధికారాన్ని చెలాయిస్తే ప్రాంతీయ అసమానతలు పెరగడం ఖాయం. కాని దేశానికి ఆ విధమైన రాజకీయ గండం పొంచివుంది. పదేళ్లపాలనతో కాంగ్రెస్ గబ్బుపట్టిపోయింది. మళ్ళీ ఆ పార్టీకి అధికారం అప్పగించడమంటే జనం తమ నెత్తిన తాము మట్టి చల్లుకోవడమే. బీజేపీ అన్ని రాష్ట్రాలలోనూ ప్రభావం చూప లేదు. కాబట్టి ఒంటరిగా అధికారం కష్టం. ఇక ప్రాంతీయపార్టీలు వచ్చే ఎన్నికల్లో మెజార్టీ సీట్లు సాధిస్తాయని సర్వేలు కోడై కూస్తున్నాయి. ప్రాంతీయ పార్టీల కూటములు ఇప్పటికే విఫల ప్రయోగంగా తేలిపోయింది. మరోసారి అలాంటి ప్రయోగం జరిగినా దేశానికి మరో మధ్యంతర ఎన్నికల ప్రమాదం తప్పితే, అదనంగా ఒరిగేదేమీ లేదు.

# 'అంతర్'జాతీయం

- పాక్‌సైన్యం భారత్‌పై కాల్పులకు తెగబడుతూనేవుంది. ఇటీవల భారత భూభాగంలోకి జొరబడి 14సైనిక శిబిరాలపై దాడిచేసింది. సరిహద్దు గ్రామాలపై మోర్టార్ షెల్స్ ప్రయోగిస్తుంది.
- దీపావళి పండుగ సందర్భంగా తన కెవరూ బహుమతులు తేవొద్దని, వాటికయ్యే డబ్బును ప్రధాని జాతీయ సహాయనిధికి పంపాలని ప్రధాని మన్మోహన్‌సింగ్ కోరారు.
- సీపీఎం పాలిత త్రిపుర రాష్ట్రంలో కరెన్సీనోట్ల పరుపుపై శయనించిన ఆ పార్టీ నాయకుడు సమర్‌ఆచారిజీని ఆ పార్టీ నాయకత్వం సస్పెండ్ చేసింది.
- కాంగ్రెస్‌పార్టీ అధికారం కోసం విచ్ఛిన్నరాజకీయాలకు పాల్పడుతుందని బీజేపీ ప్రధాని అభ్యర్థి నరేంద్ర మోడీ ఆరోపించారు. ఇటీవల ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో జరిగిన బీజేపీ సభలో ఆయన మాట్లాడుతూ ఓట్ల కోసం కాంగ్రెస్ ప్రజల్ని మతాలవారీగా విడదీస్తుంటే అభివృద్ధి కోసం బీజేపీ ప్రజలందరినీ ఒకే వేదికమీదకు తెస్తుందన్నారు. అభివృద్ధితోనే ఓటుబ్యాంకు రాజకీయాలకు శాశ్వతంగా సమాధికట్టగలమన్నారు.
- కర్ణాటక జనతాపార్టీని ఎన్డీఏలో చేర్చుకోవాలని కోరుతూ ఆ పార్టీ అధ్యక్షుడు యడ్యూరప్ప ఎన్డీఏ అధ్యక్షుడు అద్వానీకి లేఖ వ్రాసారు.
- వెయ్యిటన్నుల బంగారం కోసం ఉత్తరప్రదేశ్‌లోని రాంబక్షసింగ్ కోటలో భారత పురావస్తుశాఖ తవ్వకాలు మొదలుపెట్టింది. సాధువు శోభన్‌సర్కార్ తనకు కలలో రాంబక్షసింగ్ వచ్చి కోటలో వెయ్యిటన్నుల బంగారం దాచిపెట్టానని చెప్పాడని చెప్పారు. ఈ కలను ఆధారంగా చేసుకుని పురావస్తుశాఖ తవ్వకాలు మొదలుపెట్టడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.
- మిజోరాంలో ఎన్నికల తేదీని మార్చాలని ఎన్నికల సంఘాన్ని కాంగ్రెస్‌పార్టీ కోరింది. ఆరోజు రాష్ట్రంలో క్రైస్తవుల వేడుకలు వున్నందున ఈ తేదీని వాయిదా వేయాలని కోరింది.
- పాకిస్థాన్ సాహసబాలిక యూసఫ్‌జాయ్ మలాలా సాహసగాధను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టనున్నట్లు జార్జివాషింగ్టన్ విశ్వవిద్యాలయం ప్రకటించింది. వచ్చే ఏడాది నుండి మల్టీమీడియా ఉపకరణలతో రూపొందించిన మలాలా పాఠ్యాంశాన్ని విద్యార్థులకు ఉచితంగా బోధించనున్నట్లు వెల్లడించింది.
- కాశ్మీర్ సమస్య పరిష్కారానికి అమెరికా జోక్యం చేసుకోవాలంటూ పాకిస్థాన్ ప్రధాని నవాజ్‌షరీఫ్ చేసిన డిమాండ్‌ను కేంద్ర హోంశాఖ మంత్రి సుశీల్‌కుమార్ షిండే తోసిపుచ్చారు. కాశ్మీర్ విషయంలో మూడోపక్షం జోక్యాన్ని అంగీకరించబోమన్నారు.
- భారత స్వాతంత్ర్యోద్యమ సమయంలో మహారాష్ట్రలోని ఎరవాడజైలులో వుండగా మహాత్మాగాంధీ ఉపయోగించిన చరఖాను వచ్చే నెల 5న లండన్‌లో వేలం వేయనున్నారు. ముల్లాక్స్ అనే వేలంసంస్థ గాంధీ ఉపయోగించిన 60కి పైగా వస్తువులను వేలం వేయనుంది.

# వార్త వ్యాఖ్య

వార్త :- ప్రధాని తప్పేమీ చేయలేదు. - బొగ్గుస్కాంపై ప్రధాని కార్యాలయం.
**వ్యాఖ్య :- ఆయన ఏమీ చేయడం లేదులే...**

వార్త :- ఢిల్లీలో వుంది ప్రభుత్వమా... ప్రైవేట్ కంపెనీయా?
- జయప్రకాశ్ నారాయణ్.
**వ్యాఖ్య :- ప్రైవేట్ కంపెనీ చేతుల్లో ఉన్న ప్రభుత్వం.**

వార్త :- సీమాంధ్రలో కాంగ్రెస్ బలహీనపడింది. - బొత్స.
**వ్యాఖ్య :- బలహీనపడడం కాదు... పూర్తిగా చచ్చుపడింది.**

వార్త :- సోనియా అయిష్టంగానే తెలంగాణ ఇచ్చారు. - జైపాల్‌రెడ్డి.
**వ్యాఖ్య :- అయిష్టంగా తీసుకునే నిర్ణయాలు ఇంత అష్టదరిద్రంగా ఉంటాయా?**

వార్త :- ఫైలిన్‌ను ఆపలేకపోయా... విభజన తుఫాన్‌ను ఆపుతా...
- శ్రీకాకుళంలో ముఖ్యమంత్రి.
**వ్యాఖ్య :- సత్తాకుమించిన మాటేమో!**

వార్త :- పదేళ్ళ యూటీతోనే సీమాంధ్రులకు రక్షణ. - పనబాక.
**వ్యాఖ్య :- తగలబెట్టడానికి అగ్గిపెట్టిచ్చి ఇప్పుడు బర్నాల్ కోసం డిమాండ్ చేసినట్లుగా వుంది మీ తీరు.**

వార్త :- ఎన్నికల్లోపు విభజన జరగదు. - ఉండవల్లి.
**వ్యాఖ్య :- ఎన్నికల తర్వాత ఎలాగూ జరగదు.**

వార్త :- జైలు నిబంధనలు అతిక్రమిస్తున్న లాలూ.
**వ్యాఖ్య :- అలా అతిక్రమిస్తూ రాబట్టే కదా జైలుకొచ్చింది.**

వార్త :- విశాఖ, తిరుపతి నగరాలకూ ఐటిఐఆర్.
- మంత్రి పొన్నాల లక్ష్మయ్య.
**వ్యాఖ్య :- అసలు హైదరాబాద్‌లో పెట్టి కొసరు ఇక్కడ విదిలిస్తున్నారన్నమాట!**

వార్త :- స్వచ్ఛమైన సమైక్యవాదులేరీ? - సీపీఐ నారాయణ.
**వ్యాఖ్య :- స్వచ్ఛమైన తెలంగాణవాదులు వున్నారేంటి?**

వార్త :- హైదరాబాద్‌ను యూటీ చేస్తేనే ఆందోళన తగ్గుతుంది.
- జె.డి. శీలం.
**వ్యాఖ్య :- మీలో వున్న ఆందోళనా?**

వార్త :- పోలీసుల్లో ఒత్తిడి తగ్గించేందుకు కృషిచేస్తున్నాం. - ముఖ్యమంత్రి.
**వ్యాఖ్య :- మిమ్మల్ని చూసి నేర్చుకోమంటే సరి!**

వార్త :- చివరి రక్తపుబొట్టు వరకు సమైక్యాంధ్ర కోసం కృషి.
- మంత్రి కాసు.
**వ్యాఖ్య :- ఎవరి చివరిరక్తపు బొట్టు వరకు!**

PDF Compressor Free Version



# లక్ష్మీకాంతం ఆకస్మిక తనిఖీ



పెట్రోల్‌బంకును తనిఖీ చేస్తున్న జె.సి. లక్ష్మీకాంతం

నెల్లూరుజిల్లా సంయుక్త కలెక్టర్ లక్ష్మీకాంతం ఈనెల 20న వెంకటాచలం మండలం చెముడుగుంటలో వున్న యంజి బ్రదర్స్ పెట్రోల్‌బంకు, చౌకదుకాణాలను ఆకస్మికంగా తనిఖీచేసారు. తనిఖీలో పెట్రోల్ బంకులో రికార్డులు, స్టాకులు పరిశీలించి ప్రమాణాల ప్రకారం అన్నీ వుండడంతో సంతృప్తి వ్యక్తంచేశారు. అలాగే వినియోగదారులకు ఉచితంగా గాలి పట్టడం, మంచినీటి సదుపాయం వుండడం పట్ల హర్షం ప్రకటించారు. చౌకదుకాణంలో అమ్మహస్తం ఫ్లెక్సీ, కార్డుదారుల పేర్లు కనబరిచే బోర్డు లేదని గుర్తించి డీలరుకు నోటీసు జారీ చేయవలసిందిగా తహశీల్దారును ఆదేశించారు.

## స్థాయి పెరిగిన అల్లూరు ఆసుపత్రి

జిల్లాలోని మండల కేంద్రం అల్లూరులోని 24పడకల ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా మార్పుచేస్తూ ఈనెల 21న ఉత్తర్వులు జారీచేసింది. దీనిపట్ల కావలి ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు హర్షం వ్యక్తంచేశారు. ఆసుపత్రిలో అదనపు భవన నిర్మాణాలు, సౌకర్యాలకు 7.55కోట్లు, ఉద్యోగుల జీతాలకు 90 లక్షలు, ఇతర అవసరాలకు 54లక్షలు వెరసి దాదాపుగా 9కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిసింది. జిల్లా కలెక్టర్ శ్రీకాంత్ వెంటనే చర్యలు తీసుకోమని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయకమిటీ డాక్టర్ నిర్మలమ్మ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సుధాకర్‌లను ఆదేశించారు.

## రావూరు భరద్వాజ సంతాపసభ

ఇటీవల దివంగతులైన జ్ఞానపీఠ అవార్డు గ్రహీత రావూరు భరద్వాజ సంతాపసభ ఈ నెల 19న సింహపురి సాహితీసమాఖ్య ఆధ్వర్యంలో నెల్లూరు దర్గామిట్టలోని సాహితీ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంటులో జరిగింది. సమాఖ్య అధ్యక్షుడు గణపం రాజగోపాల్‌రెడ్డి రావూరి భరద్వాజ జీవితంలోని చీకటి వెలుగులను రేఖా మాత్రంగా వివరించగా, కార్యదర్శి గుఱ్ఱాల రమణయ్య, ఉపాధ్యక్షులు సిరిమామిళ్ళ కోటేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి రావూరి శారద, కార్యవర్గ సభ్యులు సర్వేపల్లి ప్రభాకరరావు, "స్టేట్‌లీడర్" సంపాదకులు సర్వేపల్లి రామూర్తి, గాలి లలిత, కోశాధికారి బాలగంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్స్ సమావేశం



మురళీకృష్ణను సత్కరిస్తున్న సీనియర్ సిటిజన్స్

నెల్లూరు ఆచారివీధిలోని హోటల్ శివం ఇంటర్నేషనల్‌లోని సమావేశ మందిరంలో ఈనెల 20న నెల్లూరు ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు డా॥దేసుమురళీకృష్ణ పాల్గొన్నారు. మనిషి జీవితంలో చూపు, వినికిడి ప్రాముఖ్యతను తెలియజేసి, అవి కోల్పోతే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్స గురించి వివరించారు. అసోసియేషన్ అధ్యక్షులు సి.వి. కృష్ణయ్య, కార్యదర్శి నూకల శేషయ్య గుప్త, కోశాధికారి కొండా ప్రేమశంకర్, బి.వి. నరసింహం, డి.ఎస్.కుమార్‌లు పాల్గొన్నారు.


# సోమశిల ఆయకట్టుకే సాగునీళ్ళు

### సాగునీటి సలహామండలి తీర్మానం

నెల్లూరు జిల్లాలోని సోమశిల ప్రాజెక్టు క్రింద 4లక్షల 14వేల 640 ఎకరాల ఆయకట్టుకు 50 టిఎంసిల నీటిని, తెలుగుగంగ ప్రాజెక్టు క్రింద కండలేరు రిజర్వాయరు నుండి ఒకలక్ష 32 వేల 615 ఎకరాల ఆయకట్టుకు మొదటి పంటకు సాగునీరు విడుదల చేసేందుకు సాగునీటి సలహామండలి నిర్ణయం తీసుకోవడం జరిగిందని రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. 21వ తేదీ నెల్లూరు గోల్డెన్‌జూబ్లీ హాల్లో జరిగిన సాగునీటి సలహా బోర్డు సమావేశంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సోమశిల రిజర్వాయర్‌లో ప్రస్తుతం 48 టియంసిలు నీరువుందని, అలాగే కండలేరు రిజర్వాయర్‌లో 10 టియంసిల నీరు నిల్వవుందని, రుతుపవనాల దృష్ట్యా వర్షాలు పడుతున్నాయని దీంతో సోమశిల, కండలేరు నీటిలభ్యత పెరిగే అవకాశముందన్నారు. సాగునీటికాల్వల మరమ్మత్తు పనులు పూర్తి చేయాలన్నారు. వ్యవసాయాధికారులు రైతులకు అవసరమైన విత్తనాలకు ఎరువులను సిద్ధంగా వుంచుకోవాలన్నారు. కండలేరు నుండి చిత్తూరు జిల్లాకు తాగునీరు అందించే ప్రభుత్వ ఉత్తర్వులపై పరిశీలించేందుకు ముఖ్యమంత్రి అధ్యర్యంలో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. నెల్లూరు నగరంలోని ఇందిర జలాశయానికి సంగం బ్యారేజి నుండి 100 క్యూసెక్కుల తాగునీరు అందించడం జరుగుతుందన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని సాగునీరు వృధాకాకుండా నిర్దేశించిన ఆయకట్టుకు పూర్తి స్థాయిలో సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు విఠపు బాలసుబ్రహ్మణ్యం, జిల్లా కలెక్టర్ ఎన్.శ్రీకాంత్, ఇరిగేషన్ యస్ఇ కోటేశ్వరరావు, ఎమ్మెల్యేలు ఆనం వివేకానందరెడ్డి, పరసా వెంకటరత్నం, ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి, బల్లి దుర్గా ప్రసాద్, కురుగొండ్ల రామకృష్ణ, బీద మస్తాన్‌రావు, ఆదాల ప్రభాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్లాట్‌ఫాం పనులు పూర్తి

నెల్లూరు ప్రధాన రైల్వేస్టేషన్ ఒకటవ నంబరు ప్లాట్‌ఫాం మరమ్మత్తు పనులు పూర్తయ్యాయి. మరమ్మత్తుల కారణంగా ఒకటవ నెంబరు ప్లాట్‌ఫాంపై నిలిచే చెన్నై, ఛార్మినార్, నారాయణాద్రి, సింహపురి ఎక్స్‌ప్రెస్ రైళ్లను రెండవ నెంబరు ప్లాట్‌ఫాం వద్ద ఆగేలా ఏర్పాటు చేసారు. పనులు పూర్తి కావడంతో ఇకపై ఒకటవ నెంబరు ప్లాట్‌ఫాం వద్దనే నిర్దేశించిన రైళ్ళు ఆగుతాయని స్టేషన్‌మేనేజర్ ఎస్.కె.షాజహాన్ తెలిపారు.




ఈ నెల 21వ తేదీన నెల్లూరు కలెక్టరేట్‌లోని గోల్డెన్‌జూబ్లీ హాల్‌లో జరిగిన జిల్లా సాగునీటి సలహా సంఘం సమావేశంలో ప్రసంగిస్తున్న రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి, పక్కన జిల్లా కలెక్టర్ ఎన్.శ్రీకాంత్, జిల్లా ఇరిగేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కోటేశ్వరరావు.

# నెల్లూరు కబుర్లు

## హైదరాబాద్‌కు వైకాపా శ్రేణులు

ఈ నెల 26న హైదరాబాద్‌లో తలపెట్టిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమైక్య శంఖారావం సభకు నెల్లూరు నుండి వైకాపా శ్రేణులు భారీగా కదిలాయి. మేకపాటి రాజమోహన్‌రెడ్డి, కాకాణి గోవర్ధన్ రెడ్డి, మేరిగ మురళీధర్ వంటి నాయకులతో పాటు అన్ని నియోజక వర్గాల సమన్వయకర్తలు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. వైకాపాశ్రేణులు దండులుగా కదలడంతో రైళ్లు, బస్సులు కిక్కిరిసాయి. అలాగే ప్రైవేట్‌గా బస్సులు, కార్లు ఏర్పాటు చేసుకుని కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు.

## వైయస్సార్ సేవాదళం రాష్ట్ర సభ్యుడిగా చింతంరెడ్డి

వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ సేవాదళం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా నెల్లూరు జిల్లాకు చెందిన చింతంరెడ్డి జనార్ధన్‌రెడ్డి నియమితు లయ్యారు. వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధినేత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జనార్ధన్‌రెడ్డిని నియమించినట్లు రాష్ట్ర సేవాదళం కన్వీనర్ కోటంరెడ్డి వినయ్‌రెడ్డి తెలిపారు. జనార్ధన్‌రెడ్డి నెల్లూరు నగరంలోని సరస్వతినగర్‌కు చెందినవాడు.

## ఈశాన్యం కరుణించింది

ఈశాన్య ఋతుపవనాల ప్రభావం మొదలైంది. జిల్లాలో వర్షాలు కురుస్తు న్నాయి. ఈసారి నైరుతి ఋతుపవనాలు జిల్లాపై ప్రభావం చూపాయి. ఎండాకాలం లోనూ కొద్దిపాటి వర్షాలు కురవడంతో తాగునీటి సమస్యలు తలెత్తలేదు. ఇప్పుడు ఈశాన్య వర్షాలు మొదలయ్యాయి. ఈ నెల వచ్చే నెలంతా కూడా జడిపట్టొచ్చు.

## నెల్లూరంతా మురుగు

## ముక్కుమూసుకుని జనం పరుగు



నెల్లూరు నగరంలోను, నగర శివారు ప్రాంతాల్లోను మురుగునీరుకు స్థావరంగా కొన్ని ఖాళీస్థలాలు, దిగువ ప్రాంతాల రోడ్లు, నిలయాలై ఉన్నాయి. ఓ ప్రక్క భారీ వర్షాలు ముంచుకొస్తున్నాయి. మరోవైపు మురుగు, చెత్త పేరుకుపోయి వుంది. మురుగునీరు, వర్షపునీరు కలిసిపోయి చెరువుల్లా తయారై దోమలకు నివాసకేంద్రాలుగా మారుతున్నాయి. తీవ్రదుర్గంధాన్ని వెదజల్లుతూ ఆయాప్రాంత ప్రజలను తీవ్ర ఇబ్బం దులకు గురిచేస్తున్నాయి. డెంగీ, మలేరియా, టైఫాయిడ్, చికెన్‌గున్యా వంటి ప్రమాదకర రోగాలు ప్రజలను భయపెడుతున్న తరుణంలో నెల్లూరు మునిసిపల్ నగరపాలక సంస్థ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మాగుంట లే అవుట్, ఆచారివీధి, తిప్పరాజువారివీధి, శివగిరికాలనీ, సంతపేట, జెండావీధి, పొగతోట, బృందావనం, హరనాథపురం తదితర ప్రాంతాల్లోని ఖాళీస్థలాలు, దిగువ ప్రాంతం రహదారులు జలమయమై ప్రజల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.

## జిల్లా బ్రాహ్మణసేవాసంఘాల సమాఖ్య ఏర్పాటు



సమావేశంలో ప్రసంగిస్తున్న రాళ్ళపల్లి రామసుబ్బారావు

నెల్లూరు జిల్లా బ్రాహ్మణ సేవా సంఘాల సమాఖ్య ప్రథమ సర్వసభ్య సమావేశము ఈనెల 20వతేదీ ఆదివారం జొన్నవాడరోడ్డులోని దొడ్లడైరీ ప్రక్కన ప్రత్యేకంగా బ్రాహ్మణుల కొరకు ఏర్పాటుచేసిన శ్రీ లక్ష్మీగాయత్రి బ్రాహ్మణ అగ్రహారం లే అవుట్‌లో జరిగింది. ఈ సమావేశంలో జిల్లావ్యాప్తంగా అనుబంధ సంఘాల ప్రతినిధులు, రాష్ట్ర బ్రాహ్మణ నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో "బ్రాహ్మణ సమాఖ్య" నూతన పాలకవర్గాన్ని ఏర్పాటుచేసారు. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షులు రాళ్ళపల్లి రామసుబ్బారావు రాష్ట్ర బ్రాహ్మణ సంఘ నాయకులు సి.వి.ఎల్.సుబ్రహ్మణ్యం సి.వి.శేషగిరిరావులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి పలు సూచనలు చేశారు. బ్రాహ్మణుల ఓట్లను ఉపయోగించుకొని వారిని రాజకీయ పార్టీలు నిర్లక్ష్యం చేస్తున్నాయని పేర్కొన్నారు.

బ్రాహ్మణ సమాఖ్య గౌరవసలహాదారు స్వయంపాకుల శ్రీనివాసులు మాట్లాడుతూ సమాఖ్యను ఏర్పాటుచేసుకొనుటకు ఏర్పడిన ఆవశ్యకతను తెలియజేశారు. జిల్లా సంఘం అధ్యక్షులు గుడ్లదొన వాసుదేవరావు, కార్యదర్శి ఇసుకపల్లి కామేశ్వరప్రసాద్ సంఘం విధి విధానాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వి.శేషగిరిరావు యామజాల నరసింహమూర్తి, సాయినాథ్, ఏలూరు మధు, డా॥అజయ్‌కుమార్, కురువాడ సత్యనారాయణ, బి.కృష్ణకుమార్ డా॥మధుసూదనశాస్త్రి, అర్చక పరిషత్ జిల్లా అధ్యక్షులు పరాంకుశం అనంత పద్మనాభాచార్యులు, ఉచ్చి భువనేశ్వర్‌ప్రసాద్, కోట్రా సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని బ్రాహ్మణ సేవాసంఘాల ప్రతినిధులు, బ్రాహ్మణ ప్రముఖులు పాల్గొన్నారు.

## మైపాడు బీచ్‌లో భన్వర్‌లాల్

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి భన్వర్‌లాల్ ఆదివారం సాయంత్రం నెల్లూరుజిల్లా ఇందుకూరుపేట మండలం మైపాడుబీచ్‌లో కుటుంబసభ్యులతో కలిసి వచ్చారు. నెల్లూరుజిల్లా పర్యటనకు వచ్చిన భన్వర్‌లాల్ తన కుటుంబసభ్యులతో సాయంత్రం 6గంటల నుంచి 6.30 గంటల వరకు గడిపారు. భన్వర్‌లాల్ వెంట తహశీల్దార్ శీనానాయక్, ఎస్సై శేఖర్‌బాబు ఉన్నారు.

## నెల్లూరులో దేవాదాయశాఖ కమీషనర్

రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ముక్తేశ్వర్ విజయవాడ నుండి రోడ్డు మార్గాన తిరుపతి వెళుతూ సోమవారం నెల్లూరులో ఆగారు. ఆయన వస్తున్నారని తెలిసి దేవాదాయశాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తమయ్యారు. నెల్లూరులో తల్పగిరి రంగనాథస్వామి, శ్రీరాజరాజేశ్వరి ఆలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు పూర్ణకుంభంతో స్వాగత కార్యక్రమం పెడితే ఆయన పద్ధతిగా తిరస్కరించి కేవలం అర్చకుల ఆశీర్వాదాలను తీసుకున్నారు. అలాగే ఆరణికందప్పమేస్త్రీ సత్రాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట దేవాదాయశాఖ డిప్యూటీ కమీషనర్ త్రినాథ్‌రావు, జిల్లా సహాయ కమీషనర్ వేగూరు రవీంద్రరెడ్డి, దేవాదాయశాఖ ఇన్స్‌పెక్టర్లు శైలేంద్రకుమార్, సుధాకర్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌ఛార్జ్ డీఆర్వోగా పెంచలరెడ్డి

నెల్లూరు జిల్లా రెవెన్యూ అధికారి రామిరెడ్డి ఐదు రోజులు పాటు సెలవుపై వెళ్ళడంతో ఇన్‌చార్జ్ డీఆర్వోగా అదనపు జాయింట్ కలెక్టర్ సిహెచ్ పెంచలరెడ్డిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఎన్.శ్రీకాంత్ సోమవారం ఉత్తర్వులు జారీ చేసారు.

## నెల్లూరు ఆర్డీవోగా సుబ్రహ్మణ్యంరెడ్డి

నెల్లూరు రెవెన్యూ డివిజన్ ఆర్డీవోగా సుబ్రహ్మణ్యంరెడ్డి ఈ నెల 19వ తేదీన బాధ్యతలు చేపట్టారు. నెల్లూరు జిల్లా కావలి ఆర్డీవోగా పని చేసిన సుబ్రహ్మణ్యం రెడ్డి నెల్లూరు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బందితో సమావేశమయ్యారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

నెల్లూరు జిల్లాలోని ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా విద్యాశాఖాధికారి మువ్వారామలింగం పేర్కొన్నారు. నగరంలోని సిపిఎం హైస్కూల్ ప్రాంగణంలో సోమవారం ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఓ రామలింగం మాట్లాడుతూ కొన్ని పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థుల నుంచి పరీక్ష రుసుము అధికంగా వసూలు చేస్తున్నట్లు తెలిసిందని అలాంటి పాఠశాలలపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పదవ తరగతి విద్యార్థులకు మాత్రమే ఉదయం 8.45 నుంచి సాయంత్రం 5.45 గంటల వరకు తరగతులు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్‌వీఎం పిఓ డాక్టర్ కోదండరామిరెడ్డి, డిప్యూటీ డిఇఓ మేరీ చంద్రిక, ఎంఇఓ రమేష్‌బాబు పాల్గొన్నారు.

## ఎక్సైజ్‌శాఖ నూతన కార్యవర్గం

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం నగరంలోని డిఆర్ ఉత్తమ హోటల్‌లో జరిగింది. అసోసియేషన్ ఎన్నికల అధికారిగా రిటైర్డ్ సిఐ ఏవీ నరసింహులు, ఎన్నికల అబ్జర్వర్‌గా రిటైర్డ్ సిఐ శ్యాంసుందర్ వ్యవహరించారు. 42మంది సభ్యులకుగాను 39మంది ఎన్నికల్లో పాల్గొన్నారు. అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు ఎన్నికలు జరగ్గా, మిగతా పదవులకు అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష స్థానానికి వై.వెంకటేశ్వర్లు(నెల్లూరు ఈఎస్ స్క్వాడ్ ఇన్‌స్పెక్టర్), ఆర్‌యూ వీఎస్‌ప్రసాద్(గూడూరు ఈఎస్, స్క్వాడ్ ఇన్‌స్పెక్టర్) ఎన్నికల బరిలో నిలిచారు.

వెంకటేశ్వర్లు తన ప్రత్యర్థి ప్రసాద్‌పై 17ఓట్ల తేడాతో గెలుపొందారు. ఉపాధ్యక్షుడి స్థానానికి జి.సూర్యనారాయణ(నెల్లూరు సిటీ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్), కె.శ్రీనివాసరావు (ఆత్మకూరు సిఐ) పోటీలో నిలబడ్డారు. సూర్యనారాయణ తన ప్రత్యర్థి శ్రీనివాసరావుపై 23ఓట్లతో గెలుపొందారు. ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎ.రత్నం (గూడూరు సిఐ), ప్రధాన కార్యదర్శిగా పి.విజయకుమార్(బీవీపాళెం చెక్‌పోస్టు ఎస్ఐ), అసోసియేట్ అధ్యక్షుడిగా నిజాముద్దీన్(ఆత్మకూరు ఎస్ఐ) సహాయ కార్యదర్శిగా రాఘవయ్య (కోవూరు ఎస్ఐ) కోశాధికారిగా పి.ప్రసన్నలక్ష్మి(నెల్లూరు సిటీ ఎస్ఐ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## రైలుగేటు కూడా వదలని ఆటో...

నెల్లూరు నగరంలో వేలాది ఆటోలు వల్ల ట్రాఫిక్ ఇబ్బందులే కాకుండా రోజు ఏదో ఒక ప్రాంతంలో ప్రమాదాలకు గురవుతూ ప్రయాణీకులు క్షతగాత్రుల బారినపడడం రోజూ పేపర్లలో చూస్తునే వున్నాం ప్రస్తుతం రైలుగేటుకు ఎసురు పెట్టింది ఆటో. సోమవారం మధ్యాహ్నం వేగంగా వచ్చిన ఆటో అదుపు తప్పి విజయమహల్ సెంటర్‌లో రైల్వేగేటును ఢీకొనడంతో రైల్వేగేటు ధ్వంసమైంది. దీంతో హడావిడిగా ప్రమాదానికి కారణమైన ఆటోతో డ్రైవర్ వెంటనే ఉడాయించాడు. గేటు పూర్తిగా ధ్వంసం కావడంతో రైల్వే సిబ్బంది గొలుసుకట్టారు. వాహనాదారులు బాక్స్‌టైపు బ్రిడ్జి గుండా బారులుతీరారు. సాయంత్రం వరకు గేటును మూసివేయడంతో భారీవర్షం కారణంగా బాక్స్‌టైపు బ్రిడ్జి కింద నీరు చేరడంతో వాహనదారులు పలు ఇబ్బందులకు గురయ్యారు. రైల్వే అధికారులు సాయంత్రానికి రైల్వేగేటుకు మరమ్మత్తులు చేసారు.

## జాతీయస్థాయిలో నారాయణ విద్యార్థుల ప్రతిభ

అసోసియేషన్ ఆఫ్ మేథమేటిక్స్ టీచర్స్ ఇండియా (ఏఎంటీఐ) నిర్వహించిన జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో నారాయణ హైస్కూలుకు చెందిన 182మంది విద్యార్థులు రెండవ దశ పోటీకి అర్హత సాధించి తమ ప్రతిభను నిరూపించుకుని అందరికి ఆదర్శంగా నిలిచారని నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కరరెడ్డి అన్నారు. నెల్లూరు నగరం మినీబైపాస్‌రోడ్డు రామలింగాపురంలోని హైస్కూలు ప్రాంగణంలో విద్యార్థులను సోమవారం ఆయన అభినందించారు. ఎలాంటి పరీక్షల్లోనైనా నెగ్గుకురావడానికి తమ పటిష్టమైన ప్రణాళికాబద్ధ బోధనే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ డిఐ రవిబాబు, అకడమిక్ ఇన్‌చార్జి చంద్రజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

PDF Compressor Free Version
























# మైమరపించిన శివమణి డ్రమ్స్ | వీనులవిందుగా సంగీతవిభావరి

ప్రముఖ పారిశ్రామికవేత్త, దానశీలి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి నెల్లూరు రూరల్ కనుపర్తిపాడు, గొలగమూడి రోడ్డులో నూతనంగా భూతలస్వర్గంగా నిర్మించిన విపిఆర్ కన్వెన్షన్ సెంటర్ ప్రారంభోత్సవం సందర్భంగా తొలుత శ్రీ శ్రీనివాస కల్యాణమహోత్సవాన్ని అంగరంగ వైభవంగా వేలాదిమంది భక్తుల నడుమ టిటిడి వేదపండితులతో నిర్వహించి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా బుధవారం అంతర్జాతీయంగా పేరుప్రఖ్యాతులు గడించిన డ్రమ్స్ మాంత్రికుడు శివమణి తన జాజ్, పాడ్స్, తబలా, గజ్జెలు, కాంగోడ్రమ్స్, డోలక్, విజిల్స్, సైకిల్‌బెల్స్, కంజీరా, గంటలు తదితర వివిధ రకాల వాయిద్య పరికరాలతో చేతులు, కాళ్ళుతో వాయిస్తూ వివిధరకాల శబ్దాలతో సభికులను ఉర్రూతలూగించారు. ఆద్యంతం ప్రేక్షకుల కరతాళధ్వనులతో, గగుర్పాటు కల్గించే డ్రమ్స్ సమ్మేళన వాయిద్యంతో సభాప్రాంగణం మారుమ్రోగింది. దీంతో ఒక్కసారిగా సభాప్రాంగణమంతా నిశ్శబ్ద వాతావరణం నెలకొంది. శివమణి తన హస్తలాఘవంతో డ్రమ్స్‌పై వాయిద్యంచేస్తూ ప్రేక్షకులను మైమరపించారు. సభావేదికపై నుంచి ప్రేక్షకుల మధ్యకువచ్చి తన శరీరానికి ప్రత్యేకంగా అమర్చుకున్న వాయిద్య పరికరంతో ప్రేక్షకులచేత, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చేత వాయిద్యాన్ని పలికించి కనులవిందు చేసారు. దీంతో ప్రేక్షకుల్లో కోలాహలం నెలకొంది. వేలాదిమంది ఒక్కసారిగా వాయిద్యానికి అనుగుణంగా నృత్యాలు చేస్తూ కేరింతలు కొట్టారు.

తొలుత పాడుతాతీయగా విజేతలైన తేజస్విని, పరమేశ్వర్, శివ, షణ్ముఖప్రియ, సుదీప్‌లు తమ సుమధురగాత్రాలతో నీలీల పాడెద దేవా, ఈనాడే ఏదో అయ్యింది, కాటంరాయుడా కదిరీ నరసింహుడా, కుర్రాళ్ళోయ్ కుర్రాళ్ళోయ్, కెవ్వుకేక తదితర అలనాటి, నేటి గీతాలను వినసొంపుగా ఆలపించి ప్రేక్షకులను రంజింపజేశారు. శివమణిని, చిన్నారులను వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి శాలువాలతో పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరశాసనసభ్యులు ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, లాయర్ పత్రిక అధినేత తుంగా శివప్రభాత్‌రెడ్డి, ఏఎస్‌పి మూర్తి, వాకాటి విజయకుమార్‌రెడ్డి, నలుబోలు బలరామయ్యనాయుడు, బివి నరసింహం, కళాంజలి అనంత్, బెనర్జీశర్మ తదితర నగర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా మృదుల మృదువుగా సంభాషించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. హాజరైన వేలాదిమంది ఆహూతులకు భోజన ఏర్పాట్లుచేశారు.



















## ఆద్యంతం ఆహ్లాదంగా.. ఆనంద

# శ్రీ వేంకటేశ్వ





అక్టోబర్ 19వ తేదీ శనివారం ఉదయం నుండి కనుపర్తిపాడులో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నిర్మించిన వి.పి.ఆర్. కన్వెన్షన్‌సెంటర్ ఆధ్యాత్మిక ప్రాంగణంగా మారిపోయింది. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి తిరుమల నుండి ఏడుకొండలు దిగి శుక్ర వారం అర్ధరాత్రికే వి.పి.ఆర్. కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకున్నాడు. తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన అర్చకులు తోడురాగా సుప్రభాతం నుండి కల్యాణం వరకు పలు సేవలు ఈ ప్రాంగణంలో జరిపించుకోవడానికి ఆయన ఒకరోజు ముందే వచ్చి ఇక్కడ బసచేశాడు.

శనివారం ఉదయం 7గంటల 30 నిముషాలకు సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి అనంతరం తోమాలఅర్చన కార్యక్రమాలను 9గంటల వరకూ నిర్వహించారు. సేవల తరువాత భక్తుల దర్శనార్థం స్వామివారిని ఒంటిగంట వరకూ వేదికపై వుంచారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సారథ్యంలో ఈ కార్యక్రమాన్నంతా తిరుమల తిరుపతి దేవస్థానాల ఛైర్మన్ కనుమూరి బాపిరాజు సతీసమేతంగా పర్యవేక్షించి నిర్వహింపజేయడం గమనార్హం.

ఉదయం జరిగిన కార్యక్రమంలో వందల సంఖ్యలో పాఠశాల విద్యార్థినీవిద్యార్థులతో పాటు పలువురు నగరప్రముఖులు పాల్గొన్నారు.

సాయంత్రం సరిగ్గా 6గంటలకు స్వామివారి కల్యాణ మహోత్సవం ప్రారంభమయ్యింది. 4గంటల నుండే మొదలైన భక్త ప్రవాహంతో 6గంటలకల్లా హాలు నిండిపోయింది. వేలసంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి కల్యాణం తిలకించి దర్శనం చేసుకుని జన్మధన్యం చేసుకున్నారు.

ఈ సందర్భంగా కార్యక్రమానికి వచ్చిన ప్రతి భక్తునికీ శ్రీవారి లడ్డూ ప్రసాదంతో పాటు బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవం సిడిని వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఉచితంగా అందజేశారు.

ఈ కల్యాణ వేడుక కోసం చెన్నై నుండి ప్రత్యే కంగా విచ్చేసిన చెన్నై టి-నగర్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ కమిటీ సభ్యులు కల్యాణ వేడుకలో తమ పూర్తి సహాయ సహకారాలు అందించగా స్థానికంగా వాకాటి విజయకుమార్‌రెడ్డి, వీరిశెట్టి











PDF Compressor Free Version



## ...ంగా.. భక్తిభావంతో జరిగిన...

# ...ర కల్యాణం



...జరత్‌బాబు, వీరిశెట్టి సుధాకర్, ధనుంజయ, సురేష్, బి.వి.నరసింహం, నలుబోలు
...లరామయ్యనాయుడు, సి.వి.సుబ్రహ్మణ్యం, కళాంజలి అనంత్, దువ్వూరు వెనర్జీ,
...శ్వం, సుబ్రహ్మణ్యం, విష్ణు తదితరులు తమ సహకారాన్ని అందించారు.

సంప్రదాయబద్ధంగా అలంకరించిన వేదికతో పాటు ఆహూతులకు ఎలాంటి
...సౌకర్యం లేకుండా వుండేలా చేసిన అన్ని ఏర్పాట్లకు బెజవాడ నరేష్‌చంద్రారెడ్డి
...తృత్వంలో మాగుంట లే అవుట్ రెసిడెంట్స్ అసోసియేషన్ సభ్యులు
...మంత్‌కుమార్, శ్రీనివాసులురెడ్డి, చంద్రయ్యచౌదరి, శ్రీధర్‌రెడ్డిలు తమ
...యూత అందించారు.

ఉదయం శ్రీమతి బాలార్క శిష్యబృందంచే అన్నమయ్య సంకీర్తనలు
...డించగా సాయంత్రం బాలార్కతో పాటు అన్నమాచార్య ప్రాజెక్ట్
...జీకళాకారుడు పారుపల్లి రంగనాథ్ అన్నమయ్య సంకీర్తనలను
...లపించారు. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వచ్చిన భక్తులందరికీ
...రునామాలను దిద్దారు. ఇస్కాన్ ఆధ్వర్యంలో ఉచిత చెప్పులస్టాండును
...ర్పాటు చేసారు.

ఈ కార్యక్రమంలో తిరుమలతిరుపతి దేవస్థానాల ఛైర్మెన్
...నుమూరి బాపిరాజు దంపతులతో సహా, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,
...గుంట శ్రీనివాసులురెడ్డి, శ్రీమతి ఇందిరాదత్, రాష్ట్రమంత్రి
...నం రామనారాయణరెడ్డి, ఆనం వివేకానందరెడ్డి, ఆనం విజయ,
...యకుమార్‌రెడ్డిలు, కాకాణి గోవర్ధన్‌రెడ్డి, అనిల్‌కుమార్
...దవ్, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, బల్లి దుర్గాప్రసాద్, కురుగొండ్ల
...మకృష్ణ, ఆదాల ప్రభాకర్‌రెడ్డి, పరసారత్నం, మాగుంట
...ర్వతమ్మ, జె.కె.రెడ్డి, కొండ్రెడ్డి రంగారెడ్డి, బీద రవిచంద్రలతో
...టు జిల్లాకి చెందిన అనేకమంది రాజకీయ ప్రముఖులు
...ల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ శ్రీకాంత్, యస్.పి రామకృష్ణలతో సహా
...లువురు అధికార అనధికార ప్రముఖులు, పారిశ్రామిక
...త్తలు, చెన్నై, హైదరాబాద్ నుండి తరలివచ్చిన అనేక
...ంది నెల్లూరుప్రముఖులు పాల్గొని ఆ దేవదేవుని
...శీస్సులు పొందారు.

ఆద్యంతం భక్తిభావంతో ఆహ్లాదకర వాతా
...రణంలో జరిగిన వేడుక ముగిసిన వెంటనే
...చ్చినవారందరికీ 9రకాల ప్రసాదాలతో రుచి
...రమైన విందుని దాదాపు 6వేల మందికి వండి
...డ్డించడం ఈ కార్యక్రమంలో మరోవిశేషం.

వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి 'లాయర్'
...భినందనలు.

















### ఎస్పీ బాలు స్వరాలకు

# నెల్లూరు నీరా'జనం'





సినీపాటల వినీలాకాశంలో గాయనీగాయకులు ఆలపించిన మధురాతి మధురమైన గీతాలకు సింహపురి ప్రజలు తడిసి ముద్దయ్యారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, దానశీలి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నెల్లూరు కనుపర్తిపాడు గొలగమూడి రోడ్డులో అంతర్జాతీయ స్థాయిలో నిర్మించిన విపిఆర్ కన్వెన్షన్ సెంటర్ పరిచయోత్సవం సందర్భంగా రెండురోజుల పాటు నిర్వహించిన సంగీత సాంస్కృతిక కార్యక్రమాల్లో రెండవరోజైన గురువారం సింహపురి ముద్దుబిడ్డ, సంగీత సామ్రాజ్యానికి తియ్యనివరాలు, కమనీయస్వరాలు పద్మభూషణ్ డా॥ యస్.పి.బాలసుబ్రహ్మణ్యం నేతృత్వంలో జరిగిన స్వర నీరాజనం ప్రేక్షకులను ఓలలాడించింది. బాలు సోదరీమణులు ఎస్.పి. శైలజ, ఎస్.పి.వసంత, కుమారుడు యస్.పి.చరణ్, గాయనీగాయకులు ఎస్.పి.అభిషేక్, ప్రవీణ్‌లు ఆలపించిన మధుర సినీగీతాలు ప్రేక్షకులను రంజింపజేశాయి. తొలుత 'జగదానంద తారక' గీతంతో ప్రారంభించి అనంతరం అన్నమాచార్య కీర్తన, కొడగంటివయ్యా, సువ్వీ సువ్వీ, ఆమని పాడవేహాయిగా, రాయభారమేల, ఈ మధుమాసంలో, నీ పాదం తదితర నాటి మేటి కలయికల సినీగీతాలు ఆకట్టుకున్నాయి. ఎస్.పి.బాలును, ఇతర గాయనీ గాయకులను వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి శాలువాలతో, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరఎమ్మెల్యే ముంగమూరు శ్రీధర కృష్ణారెడ్డి, గూడూరు శాసనసభ్యుడు బల్లి దుర్గాప్రసాద్, పలువురు అధికార అనధికార ప్రముఖులు, జిల్లా న్యాయమూర్తులు, అశేష సింహపురి జన వాహిణి పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వేలాదిమంది సంగీతాభిమానులకు ఎలాంటి లోటు లేకుండా భోజన ఏర్పాట్లు చేసారు.











PDF Compressor Free Version



సింహపురి సమాచారం

# త్యాగాలకు ప్రతిరూపాలు పోలీసులు

- రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



పోలీస్ ర్యాలీని ప్రారంభిస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, కలెక్టర్ ఎన్.శ్రీకాంత్, ఎస్పీ పివియస్ రామకృష్ణ

శాంతిభద్రతల పరిరక్షణలో అసువులు బాసిన పోలీసుల త్యాగాలు మరువలేనివని రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. సోమవారం నెల్లూరు జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నెల్లూరులోని పోలీసు పెరేడ్‌గ్రౌండ్‌లోని ఉమేష్‌చంద్ర మెమోరియల్ కాన్ఫరెన్స్ హాలులో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో ఉన్న జవాన్లు యుద్ధం వచ్చినప్పుడే పోరాడుతారని, పోలీసులు సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతినిత్యం పోరాడుతూనే ఉంటారన్నారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసు కుటుంబాలకు పోలీసు సంక్షేమ నిధి నుంచి సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

జిల్లా ఎస్పీ పీవియస్ రామకృష్ణ మాట్లాడుతూ అవినీతి అక్రమాలకు దూరంగా ఉంటూ సమాజంలో మెరుగైన శాంతిభద్రతలను ప్రజలకందించడమే అమరులకిచ్చే నిజమైన నివాళి అన్నారు. జిల్లా ఏఆర్ అదనపు ఎస్పీ ఐఆర్ఎస్ మూర్తి విధి నిర్వహణలో ఈ ఏడాది మృతిచెందిన అమరవీరుల పేర్లను చదివి వారికి నివాళులర్పించారు. అనంతరం అమరవీరుల చిత్రపటాలకు మంత్రి, కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోలీస్‌పరేడ్‌గ్రౌండ్స్ నుంచి మొదలైన పోలీస్ ర్యాలీని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పచ్చజెండా ఊపి ప్రారంభించారు.



పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 19వ తేదీన నెల్లూరు పోలీస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేస్తున్న ఎస్పీ పి.వి.యస్.రామకృష్ణ, పక్కన జాయింట్‌కలెక్టర్ జి.లక్ష్మీకాంతం.

# మెట్రో బస్సు...తుస్సేనా?



జవహర్‌లాల్‌నెహ్రూ జాతీయ పట్టణ నవీకరణ కార్యక్రమం (జేఎన్ఎన్‌యుఆర్ఎం) క్రింద రాష్ట్రంలోని నాలుగు ప్రధాన నగరాల్లో 18 పట్టణాలకు 11వందల బస్సులు మంజూరు అయ్యాయి. ఇందులో నెల్లూరు నగరం కూడా ఉంది. అయితే తొలివిడతగా చిత్తూరు, కడప, అనంతపురం, గుంటూరు, ఖమ్మం, మహబూబ్‌నగర్ పట్టణాలకు మాత్రమే 230 బస్సులు మంజూరు చేశారు. నెల్లూరురీజియన్‌కు సంబంధించి 150బస్సుల మంజూరు కోసం అధికారులు ప్రతిపాదనలు పంపారు. నెల్లూరు నగరానికి 50 మెట్రో బస్సులు మంజూరు చేస్తానని సంస్థ ఎండి ఏ.కె.ఖాన్ నెల్లూరు జిల్లా పర్యటనలో ప్రకటించివున్నారు. అయితే తొలి విడతలో నెల్లూరుకు చెయ్యిచ్చి తుస్సుమనిపించారు. రెండో విడతలోనైనా నెల్లూరు ఉంటుందా అంటే అదికూడా హ్యాండిచ్చి వరంగల్, కర్నూలు, రాజమండ్రి, కాకినాడ, నిజామాబాద్, రామగుండం పట్టణాలకు బస్సులు మంజూరు అవుతున్నట్లు సమాచారం. దీంతో మూడవ దశలో నెల్లూరుకు మెట్రో బస్సులు మంజూరయ్యే అవకాశంవుంది. తక్కువ చార్జీలతో, సురక్షితమైన ప్రయాణం, మహిళలకు భద్రతవుండే మెట్రో సర్వీసులు నెల్లూరుకు వచ్చేసరికి సమయం పట్టేట్టువుంది. నెల్లూరు నగరంతో పాటు చుట్టు ప్రక్కల ప్రాంతాలకు ప్రస్తుతం ఓ ప్రైవేటు యాజమాన్యం పరిమితి రూట్లలో బస్సును నడుపుతోంది. దీంతో మిగిలిన మార్గాల్లో ప్రయాణించాలంటే ఆటోలను ఎక్కాల్సిందే. ఆటోడ్రైవర్లు అవకాశాన్ని బట్టి ధరలు పెంచి ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

నెల్లూరులో ఆర్టీసీ బస్సులు అవసరం ఎంతైనా వుంది. మూలాపేట, బాలాజీనగర్, ఎన్టీఆర్ నగర్, శెట్టిగుంటరోడ్డు, మహాత్మా గాంధీనగర్, సంతపేట, రంగనాయకులపేట ప్రాంతాల్లో ఆర్టీసీ మెట్రో సర్వీసులు నడపాల్సిన అవసరముంది. ఎప్పుడో పదేళ్ళ క్రింద నెల్లూరు రీజియన్ పరిధిలో బోసుబొమ్మ-అయ్యప్ప గుడి మార్గంతో పాటు సమీప చుట్టుప్రక్కల గ్రామాలకు టౌన్ బస్సులు సర్వీసు రద్దవడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ తరుణంలో ఆర్టీసీ మెట్రో సర్వీసులు వస్తే నెల్లూరు నగర ప్రజలే కాకుండా చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది.

## కన్నీళ్ళు మాకు...

# కండలేరు నీళ్ళు వాళ్ళకా?



కండలేరు నీటిని చిత్తూరు జిల్లాకు చుక్కనీరు తరలించినా ఒప్పుకునేది లేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని పార్టీ కార్యాలయంలో ఈనెల 20న విలేకర్లతో మాట్లాడారు. కండలేరు జలాశయం నుంచి చిత్తూరు జిల్లాకు 7390కోట్ల వ్యయంతో 6.61టీఎంసిల నీటిని తరలించేందుకు సిఎం ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఎక్కడా పనులు చేయని ఇన్ఫర్మేషన్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్‌కు పనులు కట్టబెట్టారని ఈ టెండర్లలో కమీషన్ కింద సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి వెయ్యికోట్ల రూపాయలు ముట్టిందని సోమిరెడ్డి ఆరోపించారు. వెంకటగిరి శాసనసభ్యుడు కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ కండలేరు పైపులైన్ల కాంట్రాక్టు పనులు దక్కించుకున్న మెగా ఇంజినీరింగ్ కంపెనీ యజమాని కృష్ణారెడ్డి కెవిపి రామచంద్రరావుకు బినామీ అని ఆరోపించారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర మాట్లాడుతూ నిప్పులవాగు అభివృద్ధికి 18కోట్లు నిధులు విడుదలచేయని మంత్రి, కండలేరు నుంచి చిత్తూరుకు నీటిని తరలించేందుకు 7390కోట్లు ఎలా విడుదల చేస్తారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కిలారి వెంకటస్వామినాయుడు, నూనె మల్లికార్జునయాదవ్, అన్నం దయాకర్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

# సర్వేపల్లి నుంచి సందేహం...!



రానున్న శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే పదవికి సర్వేపల్లి నుంచి పోటీచేస్తానో? లేదో? అని దాటుగా వుందని సర్వేపల్లి శాసనసభ్యులు ఆదాల ప్రభాకరరెడ్డి పేర్కొన్నారు. నెల్లూరుజిల్లా వెంకటాచలం మండలం అనికేపల్లి గ్రామంలో ఈనెల 19న పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన సమావేశంలో ఆదాల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో పనిచేయించుకున్న నాయకులు ఆ పార్టీకి వెన్నుపోటు పొడిచి పార్టీలు మారుతున్నారని విమర్శించారు. ప్రజల్ని మభ్యపెట్టి ఓట్లు వేయించుకునేందుకు కొత్త పార్టీని పెట్టారన్నారు. ఆ పార్టీ నాయకులకు పేదల డబ్బును దోచుకోవడమే తప్ప పేదల అవసరాలు పట్టవన్నారు. ఓటర్లను మభ్యపెట్టేందుకు ఆ పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారని, ఓటర్లు డబ్బు, మద్యానికి ఆశపడి ఓట్లు వేయొద్దని హితవు పలికారు.




హృదయపూర్వక శుభాకాంక్షలు

నెల్లూరు వస్త్ర ప్రపంచానికే తలమానికంగా అన్నివర్గాల ప్రజలను ఆకర్షించేలా
అధునాతన హంగులతో ఆకర్షణీయమైన వస్త్రశ్రేణులతో

శుభమస్తు
షాపింగ్‌మాల్ ను

వస్త్రప్రియులకు అంకితం చేసిన మా ఆత్మీయులు
బయ్యా వెంకటరమణయ్య
బయ్యా శ్రీనివాసులు బి.వి.రవికుమార్ గార్లకు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

సిహెచ్. విజయకుమార్
సిద్ధి వినాయక టైల్స్ & శానిటరీ
11/1/175, వినాయక థియేటర్ పక్కన, సంతపేట, నెల్లూరు - 2. ఫోన్: 0861 - 2335505, సెల్: 098484 42532

ఈ షాపింగ్‌మాల్‌కే వన్నెతెచ్చిన టైల్స్‌ను అందించింది
ZEALTOP
మన్నికకు, నాణ్యతకు, ఆకర్షణకు
ZEALTOP

PDF Compressor Free Version



కదంబం

# రాతి పువ్వులు

మందరపు హైమవతి
విజయవాడ, 94410 62732.

అమ్మా! అని
ఎలుగెత్తి ఎంత పిలిచినా
ఉలకవు పలకవుగదా నువ్వు
అలిగిన పసిపిల్లలా
నీ తలపుల జాజిపందిరి కింద
రోజూ సేదదీరాలనుకొంటా కాసేపు
కానీ
అర్థంలేని పరుగుపందెం బతుకు వనంలో
అర క్షణమైనా తీరిక తూనీగ వాలదు
అమ్మా!
నీ చివరి క్షణాల్లో
ఇహలోక ప్రాంగణం పరిక్రమించి
స్వర్గలోక సరిహద్దుల్లో సంచరిస్తున్నపుడు
ఒక్కొక్క అడుగే ముందుకు వేస్తూ
మృత్యుదేవత నిన్ను కబళించే కఠిన క్షణాల్లో
నీ పక్కనే వున్నా
ఒక్క కన్నీటి బొట్టుగూడా రాల్చని
కటిక కసాయి గుండెనాది
అమ్మా!
అనుభూతులకు చలించక
ఆశల మొక్క ఒక్కటి కూడ
మోసులెత్తని బండబారిన బతుకులో
ఒక్కసారి నన్ను నీ చల్లని ఒడిలో చేర్చుకోవూ
హృదయవేదనంతా కరిగి కన్నీటి గంగనై
నీ పాదాభిషేకం చేయనా అమ్మా!

పొరపాటుగా చెయ్యి కాల్చుకొన్నా
జ్వరాగ్నిగుండంలో దహించుకుపోతున్నా
నీ స్మృతుల వలయంలో ఒక్కసారి ఉక్కిరి బిక్కిరౌతాను
జానపద గాథల్లో సవతితల్లి చేతిలో
అష్టకష్టాలు పడే పిల్లలకు
సాయపడే అమ్మలా
తెల్లని రెక్కల దేవదూతలా
నాదరికి రావూ
"అమ్మలు! అమ్మలు" అని నోరారా పిలచి
నీ రెక్కల సందిట్లో ఒక్కసారి పొదివిపట్టుకోవూ
తల్లికాకి తెచ్చి పెట్టే ఆహారానికి
నోరు తెరచే పిల్ల కాకిని
గోమాత దగ్గర పాలు కుడిచి
గంతులు పెట్టే తువ్వాయిని చూచినపుడల్లా
నీవు లేవనే నిజం చెళ్ళున చరుస్తుంది

అమ్మా!
నీవులేని ఈ ప్రపంచంలో
గుండె గుబులుగుబులుగా దిగులు దిగులుగా
జీమూతాలు ముసురుకొన్న ఆకాశంలా
ఇప్పుడు
సంతోష సందర్భాలన్నీ
సంతాపక్షణాలే
నీ స్మృతుల తటాకంలో
తనివితీరా తడవడానికి
ఖాళీ దొరకని క్షణాలన్నీ
నిశ్చల నిష్పరిమళ పాషాణ పుష్పాలే

## "కేతా" నాటకోత్సవం

నెల్లూరు బాలాజీనగర్‌లో ఈనెల 19న కేతా అంకులు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాటకోత్సవం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న స్వతంత్రపార్కు మిత్ర మండలి అధ్యక్షులు పాములూరు జయరమేష్‌రెడ్డి మాట్లాడుతూ కళాకారుల్లో వృత్తి కళాకారులు, ఔత్సాహిక కళాకారులు వున్నారన్నారు. ఒకప్పుడు పౌరాణిక, చారిత్రాత్మక, జానపద నాటకాలు ఆడి వృత్తి కళాకారులు జీవనోపాధి పొందారన్నారు. నేడు టీవి ఛానల్స్ కారణంగా నాటకాలకు ఆదరణ తగ్గి వారు రోడ్డునపడ్డారన్నారు. ప్రభుత్వం గుర్తించి 3వేల మందికి నెలకు 500రూ॥లుగా ఇస్తున్న వృద్ధకళాకారుల పెన్షన్‌ను 1000రూ॥లకు పెంచాలని కోరారు. అలాగే ఇళ్ళస్థలాలు మంజూరుచేసి కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ట్రస్ట్ అధ్యక్షుడు కేతా సుబ్బారావు కళాకారులు పాల్గొన్నారు.

# కిరణ్ కర్రీస్‌పాయింట్‌కు యమక్రేజ్

శ్రీను గల్పిక

అది 50ఏళ్లపాటూ సీమాంధ్రులు కష్టించి సుందరంగా నిర్మిస్తే స్థలం గల వాడిదే ఊరు అంటూ దానిని కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణ వారికి అక్రమంగా రిజిష్టర్ చేసిన భాగ్యనగరం. ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి నివాసం. ఆయన సోఫాలో కూర్చుని టీవీలో వార్తలు చూస్తున్నాడు. ఆయన సతీమణి రాధిక ప్లేటులో రెండు చపాతీలు పెట్టుకుని ఆయన చేతికిచ్చింది. అప్పుడే టీవీలో శ్రీకాకుళం జిల్లాలో సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి పర్యటనకు సంబంధించిన వార్తలు వస్తున్నాయి. "ఫైలిన్ తుఫాన్‌ను అడ్డుకోలేకపోయాం గాని విభజన తుఫాన్‌ను అడ్డుకుంటామని, ఆ దిశగా తాము ట్రైనింగ్ కూడా తీసుకున్నామని కిరణ్‌కుమార్‌రెడ్డి చెబుతున్న క్లిప్పింగ్స్ ప్రసారం చేసారు. అది చూసి కిరణ్ సతీమణి రాధిక... అసలు తుఫాన్‌ను ఏ విధంగా అడ్డుకోగలరనుకున్నారని ప్రశ్నించింది. అందుకు కిరణ్... ఏదో నోటి కొచ్చింది చెప్పాను గాని... వాస్తవానికి ఫైలిన్ తుఫాన్‌నైనా అడ్డుకోవచ్చునేమోగాని, మా సోనియాగాంధీ సృష్టించిన తుఫాన్‌ను అడ్డుకోవడం అంత సామాన్యవిషయం కాదు... అని అన్నాడు. మరి తెలంగాణ బిల్లును అడ్డుకుంటామని అరవైటన్నుల ఆత్మవిశ్వాసంతో చెప్పారు కదా... ఎలా అడ్డుకుంటారని ఆమె అడిగింది. అందుకు కిరణ్... బిల్లు ఎవరి ద్వారా పంపిస్తున్నారో తెలుసుకుంటాను... అతను ఏ ఫ్లైట్‌లో వస్తున్నాడో తెలుసుకుంటాను... ఆ టైంకు శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వెళ్లి అతనిని కిడ్నాప్ చేస్తాం... అప్పుడు బిల్లు అసెంబ్లీకి రాదు... బిల్లు ఎక్కడ మిస్సయ్యిందో వెదుక్కునేపనిలో కేంద్రం వుంటుంది అని కిరణ్ చెప్పాడు. అందుకు రాధిక... మీ తెలివి తెల్లారినట్లే వుంది... బిల్లు మిస్సయితే ఇంకో బిల్లు పంపిస్తారు. రేపు తెలంగాణ వస్తే మన పరిస్థితేంటో చూడండి... కేసీఆర్ చెప్పినట్లు కర్రీస్‌పాయింట్ పెట్టుకోవాల్సిందేనా అని ఆవేదనపూరితంగా అడిగింది. ఇప్పుడా అపశకునపు మాటలెందుకులే... పడుకో అని కిరణ్ అనడంతో ఆమె పడుకుని నిద్రపోయింది. కిరణ్ పడుకున్నాడనేగాని ఆయన ఆలోచనలన్నీ రాష్ట్రం విడిపోతే తనతోపాటూ సీమాంధ్ర నాయకుల భవిష్యత్ ఎలా వుంటుందా అనే వాటి చుట్టే తిరగసాగాయి. అలా ఆలోచిస్తూనే నిద్రలోకి జారుకున్నాడు.

★★★★★

అది బంజారాహిల్స్‌లో 'కిరణ్ కర్రీస్ పాయింట్'. మధ్యాహ్నం కావడంతో అక్కడ జనాలు గుంపులుగుంపులుగా వున్నారు. ఆ కొట్లో కిరణ్ సాంబారు, పప్పు, రసం, తాళింపు, చికెన్‌మసాలా, మటన్‌కుర్మా, చేపలపులుసు ప్యాకెట్లు కట్టి ఒక్కో కస్టమర్‌కు అందిస్తున్నాడు. అక్కడకొచ్చిన కస్టమర్లలో ఒకతను... ఇంకొకరితో.. నేను రోజూ పంజాగుట్ట నుండి ఇక్కడికొచ్చి కర్రీస్ తీసుకెళుతుంటాను... కిరణ్ కర్రీస్‌కు వున్న టేస్ట్ ఎక్కడా రాదు అని చెప్పాడు. దానికి అవతలతను... మీరింకా పంజాగుట్ట నుండే వస్తారు, నేనైతే కొండాపూర్ నుండి వస్తాను. కిరణ్ కర్రీస్ రుచి మరిగాక మా ఆవిడ ఇంట్లో వంటలు చేయడమే మానుకుందని చెప్పాడు. ఓ పక్క కర్రీస్ ప్యాకెట్లు కట్టే బిజీలో వుండి కూడా ఆ మాటలను ఎంతో ఆసక్తిగా ఆలకించిన కిరణ్‌కు ఎంతో సంతోషమేసింది. ఇలాంటి ప్రశంసలతోనే రోజంతా పడిన శ్రమను మరచిపోగలమని కిరణ్ మనసులో అనుకున్నాడు. అంతలో అక్కడ 'దివాకర్ ట్రావెల్స్' బస్సు ఆగింది. జె.సి.దివాకర్‌రెడ్డి అందులో నుండి ముందుగా దిగి... రండమ్మరండి... భోజనాలు, టిఫిన్‌లు చేసేవాళ్ళు చేసెయ్యండి... మళ్ళీ బెంగుళూరుదాకా బస్సు ఆగదు అని అరుస్తున్నాడు. కొందరు ప్రయాణీకులు దిగి 'కిరణ్ ఆంధ్రామెస్'లో టిఫిన్, భోజనం చేయసాగారు. ఈలోపుగా దివాకర్‌రెడ్డి, ప్రొప్రయిటర్ కిరణ్ వద్ద కూర్చుని... ఏం కిరణ్, వ్యాపారం ఎలా వుందని అడిగాడు. చాలాబాగుందన్నా, మంచి పేరొచ్చింది... వ్యాపారం రోజురోజుకీ బాగా పెరుగుతుంది. అంతా ఆ కేసీఆర్ నోటి మహత్యం అని చెప్పాడు. నువ్వు కష్టపడుతూ ఫలితం ఆయనకిస్తావేమిటని దివాకర్‌రెడ్డి అడిగాడు. మన తలరాత అంతేకదన్నా... 50 ఏళ్లు కష్టపడి ఆధునిక హైదరాబాద్‌ను నిర్మించాం... ఫలితం మాత్రం తెలంగాణ వాళ్ళకిచ్చాం. ఇదీ అంతే... ఫస్ట్ నన్ను కర్రీస్ పాయింట్ పెట్టుకోమన్నది కేసీఆరే... ఆయన వాక్కు ఫలించింది. ఆ తర్వాత ఆయన ఇంకో మాట కూడా అన్నాడు. కర్రీస్ పాయింట్ కాకపోతే ఫైవ్‌స్టార్ హోటల్ అయినా పెట్టుకోమన్నాడు. ఈ వ్యాపారం చూస్తుంటే ఖచ్చితంగా త్వరలోనే ఫైవ్‌స్టార్ హోటల్ కడతాననే నమ్మకం కూడా కలుగుతుంది... దాని ఓపెనింగ్ మాత్రం ఖచ్చితంగా కేసీఆర్ చేతే చేయిస్తాను. ఇంతకీ నీ బస్సులెలా నడుస్తున్నాయి అని కిరణ్ అడిగాడు. దానికి దివాకర్‌రెడ్డి... ఇంతకుముందుకంటే ఇప్పుడు బాగా నడుస్తున్నాయి. ఇంతకుముందు రాజకీయాల్లో తిరుగుతూ బస్సుల కలెక్షన్‌లు సరిగా చూసేవాడిని కాదు, మిస్‌యూజ్ ఎక్కువగా వుండేది, నేను రంగంలోకి దిగాక మిస్‌యూజ్ తగ్గింది, ఆదాయం పెరిగింది. రూట్‌లో నేనే తిరుగుతున్నాను, ఇంకో పది బస్సులు ఎక్కువగా కొన్నాను... ఎంతైనా మనకు ఆ పాడు రాజకీయాల నుండి విముక్తి కల్పించి, మన బంగారు భవిష్యత్‌కు బాటలు వేసిన సోనియాగాంధీ ఫోటోను ఇంట్లో పెట్టుకుని జీవితాంతం పూజలు చేయవచ్చన్నాడు.

అంతలో ఆ రోడ్డుమీదుగా ఒక ఆటో పోతుంది... దాంట్లో నుండి ఒక అనౌన్స్‌మెంట్... భాగ్యనగర సంగీతప్రియులారా... మీకో అద్భుత అవకాశం... వరల్డ్ ఫేమస్ సింగర్, మృదుమధుర ముదురుగాయకుడు నైటింగేల్ ఆఫ్ సింహపురి ఆనం వివేకానందరెడ్డి(63) గారి ట్రూప్‌చే హైటెక్స్‌లో అపురూప సంగీత కచేరి... రేపు సాయంత్రం 6గంటలకే ప్రారంభం... టిక్కెట్ ధర కేవలం 10వేల రూపాయలు మాత్రమే. రాష్ట్ర విభజనతో అనాథలుగా మారిన కాంగ్రెస్ రాజకీయ శరణార్థుల కోసం నిర్వహిస్తున్న ఈ సంగీత విభావరికి విచ్చేయండి... మీ వివేకా పాటలతో సంగీతస్వరాలలో ఈతకొట్టండి... మీ చేయూతనందించండి... అని చెప్పుకుంటూ ఆటో వెళ్లిపోయింది. అది విని కిరణ్... మన వివేకా సింగర్ అయ్యాడా, నాకు తెలియదే... అని ఆశ్చర్యంతో నోరెళ్లబెట్టాడు. దానికి దివాకర్‌రెడ్డి... నీకిది తెలియదా... ఆయనిప్పుడు వరల్డ్‌లోనే స్వీటెస్ట్, హాటెస్ట్‌సింగర్... స్వతహాగానే ఆయనలో అన్ని టాలెంట్లు వున్నాయి. పొరపాటున రాజకీయాల్లోకి రాబట్టి ఆయనలో వున్న టాలెంట్లన్నీ కూడా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలో పడేసి మూత పెట్టినట్లు వుండిపోయాయి. రాష్ట్ర విభజనతో ఆయనకు రాజకీయాల నుండి తప్పుకునే సదావకాశం కలిగింది. వెంటనే తన టాలెంట్‌కు పదును పెట్టాడు. సినిమాలలో మొదట హీరోగా నటించాలనుకున్నాడు. అయితే ఏ హీరో కూడా ప్రస్తుతరోజుల్లో పది సినిమాలకు మించి వేయడం లేదు... వెంటనే తెరమరుగైపోతున్నారు. దీనికంటే సింగర్ అయితే ఎల్లకాలం ఇండస్ట్రీని ఏలొచ్చనుకున్నాడు. రాష్ట్రంలో సమైక్యాంధ్ర ఉద్యమం జరిగేటప్పుడే ఆయన ఆ దిశగా ప్లాన్ చేసుకున్నాడు. సమైక్యాంధ్ర ఉద్యమంలో అవసరం లేకున్నా సంగీతకచేరిలు ఏర్పాటు చేసాడు. అక్కడ తానే పాటలు పాడాడు. అక్కడ నుండి టాలెంట్‌ను ఇంప్రూవ్‌చేసుకుంటూ మొదట టాలీవుడ్‌లో సినిమాలకు పాడాడు... ఆ తర్వాత కోలీవుడ్‌లో అడుగు పెట్టాడు. ప్రస్తుతం ఆయనకు బాలీవుడ్ నుండి, హాలీవుడ్ నుండి కూడా ఆఫర్లు వస్తున్నాయి. ఆయన కాల్షీట్ల కోసం అన్ని భాషల సినిమా నిర్మాతలు పొద్దున నుండే ఆయన ఇంటిముందు క్యూకట్టి వుంటారు. తమ సినిమాలో ఆయన ఒక్క పాట పాడినా చాలు... అది హిట్ అనే సెంటిమెంట్ నిర్మాతలలో బలంగా వుంది. ప్రేక్షకులు, ముఖ్యంగా కుర్రకారైతే ఆయన పాడిన పాట వుంటేనే సినిమాలు చూస్తున్నారు. ఆయన పాటల సి.డిలు మార్కెట్‌లోకి వదిలితే వెనువెంటనే అవి బ్లాక్‌మార్కెట్‌లోకి పోతున్నాయి. మార్కెట్‌లో 50 రూపాయల సి.డి.ని బ్లాక్‌లో 1050 రూపాయలకు అమ్ముతున్నారు... ఆయన పాటలంటే జనాలకు అంత పిచ్చిగా మారింది. ఆయన పాటలు మత్తెక్కించేవిగా వుంటాయి... ఆపరేషన్ థియేటర్లలో డాక్టర్లు పేషంట్లకు ఆయన పాటలు వినిపిస్తూ మత్తులోకి పంపించి ఆపరేషన్లు చేస్తున్నారు. ఆయన చేత ఆర్కెస్ట్రా పెట్టించుకునేందుకు అమెరికా, బ్రిటన్, జర్మనీ, జపాన్, చైనా వంటి దేశాలవారు కూడా ముందుగా అపాయింట్‌మెంట్లు తీసుకుంటున్నారు. నాకు తెలిసి ఇంకో రెండేళ్ల వరకు ఆయన అపాయింట్‌మెంట్స్ ఖాళీగా లేవు. లతా మంగేష్కర్, ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, పి.సుశీల, జానకి వంటి గాయనీ గాయకులు కూడా ఆయన వద్ద ట్రైనింగ్ తీసుకోవాలని తపన పడుతున్నారు. ఆయనకు త్వరలోనే పద్మశ్రీ, భారతరత్న, ప్రపంచ గానసుందర, ఆస్కార్ వంటి అవార్డులు వచ్చే ఆస్కారముందని చెప్పాడు. అదంతా విన్న కిరణ్... దివాకరన్నా, రాష్ట్ర విభజన జరిగినప్పుడు మనం సోనియాగాంధీని తిట్టుకున్నాం గాని, వాస్తవానికి ఆమె మన మంచి కోసమే ఆ పని చేసింది. ఆ మహాతల్లి విభజన చేయకుంటే మనం ఆ పాడు రాజకీయాల్లోనే పడి కంపుకొట్టేవాళ్లం. విభజన జరగబట్టే మన టాలెంట్‌ను ఉపయోగించుకుని సొంతకాళ్ల మీద అభివృద్ధి చెందుతున్నాం. ఈ విషయంలో వివేకా మనకంటే ఎంతో ముందున్నాడు. మనమందరం కూడా సోనియాగాంధీకి థాంక్స్ చెప్పాలి... అంటూ సోనియా ఫోటోవైపు తిరిగి రెండు చేతులు జోడించి తెలంగాణ ప్రకటించినప్పుడు నీ తల్లిమనసు అర్థం చేసుకోలేక ఎదురుతిరిగి ఏదేదో మాట్లాడాను... ఈ పాపాత్ముడిని క్షమించు తల్లి... క్షమించు... క్షమించు అని అరవసాగాడు. ఆ అరుపులకు పక్కనేవున్న ఆయన సతీమణి రాధికకు మెలకువవచ్చి... నిద్రపోతూ కలవరిస్తున్న కిరణ్‌ను గట్టిగా తట్టింది... ఆ తట్టుడుకు ఆయన ఉలిక్కిపడి లేచి... అరుసూరైనా సరే విభజనబిల్లును అడ్డుకుంటా... అని అరవసాగాడు. అప్పుడు రాధిక ఆయన చేత గ్లాసుడు మంచినీళ్లు తాగించి, ఆయనను మామూలు స్థితికి తెచ్చింది. తర్వాత.. ఆమె కలుగజేసుకుని... ఏమైంది "క్షమించు.. క్షమించు" అని నిద్రలో కలవరిస్తున్నారని అడిగింది. అప్పుడు కిరణ్‌కు కర్రీస్ పాయింట్, దివాకర్‌రెడ్డి, వివేకా పాటకచ్చేరి గుర్తుకువచ్చింది, అదంతా కల అని తెలుసుకున్నాడు. ఆ కల గురించి తన భార్యకు చెప్పాడు. దానికామె... ఎక్కువగా కలలు కనొద్దు... ఒక్కోసారి అవి నిజమవుతాయంట... ప్రశాంతంగా పడుకోండని చెప్పింది. దాంతో కిరణ్ మళ్ళీ ముసుగుతన్నాడు.

## మేషం

అశ్వని, భరణి, కృత్తిక 1 పాదము

వృత్తి వ్యాపారాలలో ఆదాయం పెరుగుతుంది. అభివృద్ధి బాగుంటుంది. ఆర్థిక సమస్యలను అధిగమిస్తారు. స్థిరాస్తుల లావాదేవీలను వాయిదా వేయడం మంచిది. కుటుంబంలో సఖ్యత, అవగాహనలు సరిగా ఉండవు. చేపట్టిన పనులు సరిగా జరగక టెన్షన్ పడుతుంటారు. వృత్తిపరంగా విశ్రాంతి దొరకని స్థితి. స్టాక్ మార్కెట్ కొంత నిరుత్సాహపరుస్తుంది.

## వృషభం

కృత్తిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర్ష1, 2పాదాలు

స్థలాలు భూములు కొనే విషయాలపై కుటుంబ వ్యక్తులతో చర్చిస్తారు. వృత్తి వ్యాపారాలలో మంచి అవకాశాలు దొరికి ఆదాయము పెరుగుతుంది. ఇంట శుభకార్యాలు నిర్ణయం కాగలవు. విలువైన వస్తువులు, వస్త్రాలు కొంటారు. స్టాక్ మార్కెట్ స్వల్ప లాభాలనిస్తుంది. ప్రభుత్వ అనుమతందు ఆలస్యముంటుంది. ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలించే సమయమిది.

## మిథునం

మృగశిర్ష 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3పాదాలు

చెల్లింపులు సకాలంలో జరుగుతాయి. కోర్టు కేసు లందు అనుకూలత, రావలసిన బాకీలు కొంత రాబట్టుకొనడం జరుగుతుంది. ఉద్యోగులకు అసోసియేషన్ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడం, సోదరులకు మంచి జరగడం ఉంటుంది. షేర్లు లాభాలనందిస్తాయి. హామీలివ్వడం చేయకండి. వృత్తి వ్యాపారాలలో ఆటంకాలు అధిగమించి ఆదాయం పెంచుకొంటారు.

## కర్కాటకం

పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష

అవసరాలకు డబ్బు సర్దుబాటు కాగలదు. ప్రభుత్వ అనుమతులు, బ్యాంకు ఋణాలు ఆలస్యం కావచ్చును. పారిశ్రామిక రంగాల వారికి, యజమానులకు వర్కర్లతో సమస్య ఉంటుంది. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి బాగుండి, ఆదాయంతో పాటు గుర్తింపు గౌరవాలు బాగుంటాయి. ఆర్థిక ఇబ్బందులు సర్దుబాటు కాగలవు. ఇతరులతో కఠినంగా ప్రవర్తించవద్దు.

## సింహం

మఖ, పుబ్బ, ఉత్తర 1పాదము

సభలు సమావేశాలతో ప్రముఖ పాత్ర నిర్వహిస్తారు. పేర్లు ఒడుదుడుకులతో సాగుతాయి. గృహవస్తు వాహన రిపేర్లు ఉండగలవు. అనుకున్న పనులను పట్టుదలతో నెరవేర్చుకొంటారు. కొత్త పెట్టుబడులకు వ్యాపార విస్తరణకు అవకాశాలు దొరుకుతాయి. ఎటువంటి హామీలు, ఋణాలు ఇవ్వకండి. ఆదాయం తృప్తికరంగా ఉండినా, ఏదో ఒక రూపంలో అదనపు ఖర్చులుంటాయి.

## కన్య

ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

కేసులు వాయిదా పడగలవు. వృత్తిపరంగా అనుకూలత, గౌరవం బాగుండినా ఆదాయం సామాన్యం. వ్యాపారావకాశాలు చేజారిపోవచ్చును. కుటుంబసభ్యులతో సమస్య లు రాకుండా సర్దుబాటు చేసికొనండి. ఖర్చులు పెరిగి ఆదాయం తగ్గి ఆర్థికంగా ఇబ్బందుల నెదుర్కొంటారు. చేపట్టిన పనులందు అనుకూలత తక్కువ. రావలసిన బాకీలు నిలబడిపోతాయి.



బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు
బాలాజీనగర్, నెల్లూరు

## రాశి - మీ వాసి

తేది. 25.10.2013 నుండి
తేది. 31.10.2013 వరకు

ఈవారం మేషంలో కేతువు. మిథునంలో గురువు మిథున కర్కాటక సింహరాశులలో చంద్రుడు. సింహంలో కుజుడు. తులలో రవిశనిబుధరాహువు, వృశ్చికంలో శుక్రుడు మరియు 30వతేది నుండి ధనుస్సులో శుక్రుడు సంచరిస్తారు.

**పంచాంగము:**

ముహూర్తములు లేవు.

**ఆశ్వయుజ మాస కృష్ణ పక్ష తిథులు**

| | | | |
|---|---|---|---|
| తేది. 25 | శుక్ర | షష్ఠి | ప॥గం. 11.00వ॥ |
| తేది. 26 | శని | సప్తమి | ప॥గం. 1.08వ॥ |
| తేది. 27 | ఆది | అష్టమి | ప॥గం.3.12వ॥ |
| తేది. 28 | సోమ | నవమి | సా॥గం. 5.00వ॥ |
| తేది. 29 | మంగళ | దశమి | రా॥గం. 6.30వ॥ |
| తేది. 30 | బుధ | ఏకాదశి | రా॥గం.7.30వ॥ |
| తేది. 31 | గురు | ద్వాదశి | రా॥గం.8.01వ॥ |

## తుల

చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

ఇంట్లో ఆత్మీయులకుగాని, మీకుగాని ఆరోగ్యం సరిగా ఉండదు. రావలసిన బిల్లులు, బాకీలు నిలబడిపోతాయి. అనుకున్న పనులకు ఆటంకాలు కలగడంవల్ల ఆందోళన ఉంటుంది. యజమానులకు వర్కర్లతో సమస్యలుంటాయి. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి, వ్యాపకము, రాబడి బాగుంటుంది. ఆర్థిక నిర్ణయాలందు, వ్యవహారాలందు సలహాలు, తీసుకొనడం మంచిది.

## వృశ్చికం

విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

కుటుంబసభ్యులతో సామరస్యం ప్రదర్శించడం మంచిది. శుభకార్యాలలో పాల్గొంటారు. శుభకార్య ప్రయత్నాలలో అనుకూలత ఉంటుంది. సమావేశాలు సభలలో ప్రముఖపాత్ర వహిస్తారు. ఆర్థికముగా బాగుండినా, అదనంగా ఖర్చులు పెరుగుతాయి. వ్యాపార వర్గాలకు అభివృద్ధి ఆదాయం బాగుంటుంది. వృత్తిపరంగా శ్రమ ఉండినా ఆశించిన ఆదాయం ఉండదు.

## ధనుస్సు

మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

వాహనాలు నడిపేవారు, యంత్రాలతో పనులు చేసేవారు జాగ్రత్తగా చేయవలసి ఉంటుంది. వృత్తివ్యాపారాలలో మంచి అవకాశాలు దొరకడం, ఆదాయం పెరగడం ఉంటుంది. కుటుంబ బంధువులతోను పిల్లలతోను సమస్యలుండవచ్చు. స్థిరాస్తుల వ్యవహారాలు వాయిదావేసుకొనడం మంచిది. సొంతపనులను ఎంత సామర్థ్యంతో నడిపినా ఆటంకాలు కలుగవచ్చును.

## మకరం

ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదాలు

ప్రభుత్వ అనుమతులు, బ్యాంకు ఋణాలు, కోర్టు వ్యవహారాలు వాయిదాపడగలవు. కుటుంబసౌఖ్యం బాగుంటుంది. కొన్ని ముఖ్య నిర్ణయాలు తీసుకొనడంలో వెనకడుగు వేస్తారు. వ్యాపార వర్గాలకు అభ్యున్నతి అవకాశాలు చేజారిపోవచ్చును. వృత్తి వ్యాపారులకు రాబడి సంతృప్తికరంగా ఉండినా ఖర్చులు అదుపులో ఉండవు. ఉద్యోగులకు పనిభారం పెరుగుతుంది.

## కుంభం

ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1,2,3 పాదాలు.

అయితే రాబడి పెంచుకొనే నిర్ణయాలు ఆలోచనలు చేస్తారు. పనులు నిదానముగా జరుగుతూ ఆందోళన కలిగిస్తాయి. ఖర్చులు అధికమై అవసరాలకు ఋణాలు చేయవలసి రావచ్చును. అనవసర వ్యవహారాలలో జోక్యం చేసుకొనవద్దు. నష్టపడే అవకాశము ఉన్నది. సంప్రదింపులు ఒప్పందాలు ఒకతీరుకు చేరగలవు. వృత్తి వ్యాపారాలలో రాబడి సామాన్యం.

## మీనం

పూర్వాభాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి

పనులు నెరవేర్చుకొనడానికి బాగా శ్రమపడతారు. బంధువర్గ ముఖ్యులకు ఆరోగ్యం సరిగా ఉండదు. రావలసిన బాకీలు, కోర్టు వ్యవహారాలు వాయిదాపడతాయి. శాస్త్ర సాంకేతిక కళారంగాల వారికి మంచి అవకాశాలు సత్ఫలితాలు పొందుతారు. వృత్తివ్యాపార వర్గాల వారికి రాబడికి తగ్గ ఖర్చులు ఏర్పడతాయి. దైవ సమాజసేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

# నిబంధనలతిక్రమిస్తే క్రిమినల్ కేసులు

### అదనపు జాయింట్ కలెక్టర్ పెంచలరెడ్డి



నెల్లూరు నగరంలో అక్రమ నిర్మాణాలపై నగర టౌన్‌ప్లానింగ్ విభాగం కేవలం నోటీసులతో సరిపుచ్చకుండా అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదుచేయాలని నెల్లూరు అదనపు జాయింట్ కలెక్టర్, కార్పొరేషన్ ప్రత్యేక అధికారి సిహెచ్ పెంచలరెడ్డి పేర్కొన్నారు. ఈనెల 19న నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో ఏజేసీ మాట్లాడుతూ నగరంలోని పలుప్రాంతాల్లో త్రాగునీరు రంగుమారుతున్నట్లు ప్రజలు నుంచి పలు ఫిర్యాదులు అందాయని దీనిపై ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకుని తాగునీరు పర్యవేక్షణ ఎక్కడ లోపంలేకుండా చర్యలను తీసుకోవాలని కోరారు. నగరంలో భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా టౌన్‌ప్లానింగ్ ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. అనుమతులు లేని కొత్త నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో నిర్మాణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్రమణలు, నిర్మాణ అక్రమ కట్టడాలు ఫోటోలుతీసి వెంటనే నోటీసులు జారీచేయాలని ఆదేశించారు. పంట కాలువలు ఆక్రమణలు జరుగుతుంటే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఇంజినీరింగ్, టౌన్‌ప్లానింగ్ అధికారులను వివరణ ఇవ్వాలని కోరారు. దీర్ఘ కాలం సెలవులో వున్న పారిశుద్ధ్య సిబ్బందిని తొలగించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో మునిసిపల్ నగర కమీషనర్ శ్యాంసన్, డిప్యూటీ కమీషనర్ భాగ్యలక్ష్మి, ఎంఈ సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఆయుర్వేద వైద్యశాలకు...

# చికిత్స చేయండి...!

నెల్లూరు రూరల్ మండలం ములుమూడి గ్రామంలో 1920లో ఆయుర్వేద వైద్యశాల ఏర్పాటు చేసారు. అప్పటినుండి ఆ గ్రామ ప్రజలకు, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు ఎన్నో ఏళ్ళ పాటు ఉచిత సేవలు అందించిన ఆయుర్వేద వైద్యశాల మూతపడడంతో ఏదైనా వ్యాధులు సోకితే నెల్లూరు నగరానికి పరుగెత్తాల్సిన పరిస్థితి ఏర్పడింది. 1984లో ఈ ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్, కాంపౌండర్‌లు ఒకేసారి పదవీవిరమణ చేసారు. అనంతరం సౌత్‌మోపూరు పిహెచ్‌సీ పరిధిలోనికి ఈ ఆసుపత్రి వెళ్ళింది. అయితే సిబ్బంది నియామకం జరగకపోవడంతో మూత పడింది. ప్రభుత్వాధికారులు పట్టించుకోకపోవడంతో ఆసుపత్రిలోని టేకు, విలువైన పరికరాలు, స్థలం పరాధీనమవుతోంది. వెంటనే అధికారులు పరిశీలించి మరలా ఆయుర్వేద వైద్యశాలను వినియోగంలోనికి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

# కర్ణాటకలో నెల్లూరు కంత్రీస్వామి లీలలు

ఆ స్వామికి అక్షరజ్ఞానం లేదు. క్యాసెట్లు, సిడిల ద్వారా మంత్రాలు, తంత్రాలు నేర్చుకున్నాడు. జాతకాలు చెప్పడం మొదలు పెట్టాడు. ఊర్లో పిచ్చి జనం నమ్మారు. గురూజీగా అవతారమెత్తాడు. ఇంకేముంది నెల్లూరుజిల్లా చిల్లకూరు మండలం నెలబల్లిరెట్టపల్లి నుంచి డైరెక్ట్‌గా కర్ణాటకు వెళ్ళాడు. చిన్న పిల్లలను విక్రయిస్తూ పోలీసులకు చిక్కి అసలుబండారం బయటపడడంతో సొంత ఊరోళ్ళ కళ్ళు బైర్లుగమ్మాయి. వివరాల్లోకి పోదాం. నెలబల్లిరెట్టపల్లి గ్రామంలో ఉంటున్న మన్నెం సుబ్రహ్మణ్యం, అనసూయమ్మ దంపతులకు రెండవ కుమారుడు శ్రీనివాసులు. గ్రామంలోనే మగ్గం నేస్తూ కొంతకాలం జీవనం సాగించాడు. మేనమామ కుమార్తె విజయమ్మను పెళ్ళి చేసుకున్నాడు. ఇక్కడ నేసిన చీరలను తీసుకెళ్ళి హైదారాబాద్‌లో విక్రయించేవాడు. అలాగే శివునిపై భక్తి ఉండడంతో మంత్రాలను నేర్చుకోవాలని గూడూరులోని ఒక పురోహితుని వద్ద కొంత పూజా విధానాన్ని నేర్చుకున్నాడు. పుస్తకాలు చదివేందుకు అక్షర జ్ఞానం లేకపోవడంతో సిడిలు విని చేర్చుకునేవాడు. ఈ నేపథ్యంలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఓ కోటీశ్వరుడి ఆస్తి విషయంలో శ్రీనివాసులు వెళ్ళి పరిష్కరించడంతో వారికి శ్రీనివాసులపై నమ్మకం కుదిరింది. 1998లో కర్ణాటకలోని చిక్‌బళ్ళాపూర్ జిల్లా బాపనహళ్ళి వద్ద ఓ శివాలయంలో పూజారి అవతారమెత్తాడు. ఆ కోటేశ్వరుని సాయంతో స్థానికంగా ఓ అశ్రమాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. చదువు, అక్షర జ్ఞానం లేదు కాబట్టి మౌన స్వామిగా అవతారమెత్తి బాగా ప్రసిద్ధికెక్కాడు. శ్రీనివాసులు ఆశ్రమానికి కర్ణాటకు చెందిన రాజకీయ నాయకులు, అధికారులు, ప్రముఖులు వచ్చేవారు. అందులో భాగంగానే ప్రస్తుత కేంద్రమంత్రి వీరప్పమొయిలీ కూడ శ్రీనివాసులు ఆశీస్సులు పొందినట్లు నెలబల్లిరెట్టపల్లిలోని ఇంటిలో ఉన్న ఫోటోల ద్వారా తెలుస్తున్నది. చిన్న పిల్లలను విక్రయిస్తూ పోలీసులకు చిక్కడంతో అసలు విషయం బయటపడింది.

# సోమశిలలో జలకళ

నెల్లూరుజిల్లా సోమశిల జలాశయంలో 20వ తేదీ సాయంత్రానికి 42.827టిఎంసీల నీరు చేరింది. ఎగువ ప్రాంతాల నుంచి దాదాపు 3.150క్యూసెక్కుల వంతున వరద వచ్చి చేరుతోంది. నంద్యాల సమీపంలోని రాజోలు బండ వద్ద 2వేల క్యూసెక్కులు కుందూనది ద్వారా ప్రవహిస్తోంది. నిమ్మాయపల్లి వద్ద 3260 క్యూసెక్కుల వంతున వరద ప్రవహిస్తోంది. చెన్నూరు గేజీ వద్ద 4వేల క్యూసెక్కుల వరద నమోదైంది. కండలేరుకు వరదకాలువ ద్వారా 15వందల క్యూసెక్కులు నీరు విడుదల చేస్తున్నారు. 300క్యూసెక్కులు నీరు లీకేజీ రూపంతో వృథా అవుతోంది.

# బంగారు భవిష్యత్తుకు చేయూతనిస్తా



అమరవీరుల కుటుంబ సభ్యులతో ఎస్పీ రామకృష్ణ

విధి నిర్వహణలో మృతి చెందిన పోలీసు కుటుంబాలకు అందుబాటులో వుంటూ వారి పిల్లల బంగారు భవిష్యత్తుకు చేయూతనిస్తానని నెల్లూరు జిల్లా ఎస్పీ పి.వి.ఎస్ రామకృష్ణ తెలిపారు. ఈ నెల 20వ తేదీ పోలీసు అధికారుల సంఘం కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో అమరుల కుటుంబసభ్యులతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఈ ఏడాది మృతి చెందిన పది మంది పోలీసుల కుటుంబాలతో ఎస్పీ మాట్లాడారు. వారికి రావాల్సిన ప్రయోజనాలు సకాలంలో అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మృతి చెందిన పోలీసుల సేవలను కొనియాడారు. అమరవీరుల కుటుంబంలో అర్హులైన వారికి ఉద్యోగం వచ్చేలా చర్యలు తీసుకుంటామని, విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఎస్పీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏఎస్పీ ఐఆర్‌ఎస్ మూర్తి, డిఎస్పీలు వెంకటనాథ్‌రెడ్డి, బాలవెంకటేశ్వరరావు, శివారెడ్డి, అసోషియేషన్ అధ్యక్షుడు ప్రసాదరావు, ఉపాధ్యక్షుడు సురేష్‌కుమార్‌రెడ్డి, కోశాధికారి కె.బాబు, కుమార్‌రెడ్డి, శివప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

PDF Compressor Free Version



# కళ్యాణ వైభవం...!



నారాయణ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ డా॥ఎ.వి.సుధాకర్‌రావు - శ్రీమతి సుగుణల కుమార్తె లేఖ్య - వంశీకృష్ణల కల్యాణం ఈనెల 23వతేదీ నెల్లూరులోని ఎం.ఎస్.ఆర్ కల్యాణమండపం నందు జరిగినది. వధూవరులకు 'లాయర్' శుభాకాంక్షలు.



కామధేను హ్యాండ్‌లూమ్స్ అధినేత మేరువపల్లంపాటి చంద్రమోహన్ - శ్రీమతి సుమతిల కుమార్తె మాధురీ - హేమంత్ ల వివాహం ఈ నెల 18వ తేదీ నెల్లూరులోని రాఘవ కల్యాణమండపంలో జరిగింది. కొత్త దంపతులకు లాయర్ శుభాభినందనలు.

కాంగ్రెస్, దేశం...

# ఇద్దరూ దొంగలే!



కండలేరు జలాశయం నుంచి నీటి తరలింపులో కాంగ్రెస్, టిడిపి నేతలు ఆడుతున్నవి నాటకాలని, ప్రజాప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరం సరస్వతినగర్‌లో వున్న పార్టీరూరల్ నియోజకవర్గ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కండలేరు జలాలను చిత్తూరుజిల్లాకు తీసుకెళ్లేందుకు సిఎం కిరణ్ కుమార్‌రెడ్డి వ్యూహరచన చేయగా, అందుకు ఆర్థికమంత్రి రామనారాయణరెడ్డి తన పూర్తి సహకారం అందించి తరలింపుకు ఆమోదం తెలపడం విచారకరమన్నారు. తెలుగుగంగ నీటిని స్థానిక రైతుల అవసరాలకు ఇచ్చిన తర్వాతనే చెన్నైకి ఇవ్వాలని అప్పట్లో రామనారాయణరెడ్డి పోరాటం సాగించారని అయితే ప్రస్తుతం ఆయన చిత్తూరు జిల్లాకు ఎలా తరలిస్తారని ప్రశ్నించారు. జలాల తరలింపును వ్యతిరేకిస్తున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి రైతులకోసం పోరాటం చేయడం లేదని విమర్శించారు. సోమశిల జలాల తరలింపును అడ్డుకునేందుకు త్వరలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఉద్యమం చేపడుతుందన్నారు. ఈనెల 26న హైదరాబాద్‌లో జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించనున్న సమైక్య శంఖారావానికి భారీగా తరలిరావాలని శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు.

# కేంద్ర రాష్ట్రమంత్రులు నాటకాలాడుతున్నారు

## ఆనం జయకుమార్‌రెడ్డి



నెల్లూరు వెంకటేశ్వరపురంలో ప్రజలు సమైక్యాంధ్ర కోసం నిర్వహిస్తున్న శిబిరంలో ఈనెల 20న సమైక్య ఉద్యమ నాయకులు ఆనం జయకుమార్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు పదవుల కోసం సమైక్యాంధ్రకు చెందిన కేంద్ర రాష్ట్ర మంత్రులు నాటకాలాడుతున్నారని , అటువంటి వారిని ప్రజలు క్షమించరన్నారు. తెలంగాణలో పది ఎంపీ సీట్లు కోసం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విభజనకు సమాయత్తమైందన్నారు. అసెంబ్లీలో తీర్మానాన్ని ఓడించేదానికి తాము పదవుల్లో కొనసాగుతున్నామని కాంగ్రెస్ ప్రజాప్రతినిధిలు వెల్లడించడం వారి దొల్లతనాన్ని తెలియజేస్తుందన్నారు. అసెంబ్లీకి తీర్మానమే రాదని, ఓటింగ్ జరిగే పరిస్థితే లేదని కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ప్రకటిస్తుంటే రాష్ట్ర విభజనను వీరు ఎలా అడ్డుకుంటారో ప్రజలకు తెలియజేయాలన్నారు. కాంగ్రెస్ నేతలకు నీతి నిజాయితీ వుంటే వెంటనే అసెంబ్లీని సమావేశ పరచి సమైక్య తీర్మానం చేసి కేంద్రానికి పంపాలన్నారు. కార్యక్రమంలో దక్కా ప్రకాష్, దక్కా రమణయ్య, వెంకటేశ్వర్లు, కుర్షీద్, శ్రీధర్, ఏసునాయుడు, జిలాని, వెంకటేశ్వర్లునాయుడు, గౌస్, అజీజ్, చినసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# "పెరసం" సమైక్యవాణి

రాష్ట్రాన్ని సమైక్యంగా వుంచాలంటూ పెన్నా రచయితల సంఘం(పెరసం) ఆధ్వర్యంలో ఈనెల 22న కవి సమ్మేళనం జరిగింది. నెల్లూరులోని ద్వారకా టవర్స్‌లో జరిగిన కవి సమ్మేళనంలో పెరసం ప్రధాన కార్యదర్శి గోవిందరాజుల సుభద్రాదేవి మాట్లాడుతూ రాజకీయ నాయకులు ద్వంద్వ ప్రమాణాలతో తెలుగుతల్లి గుండె కోయడం దారుణమన్నారు. కార్యక్రమంలో పెరసం వ్యవస్థాపక అధ్యక్షుడు మోపూరు పెంచల నరసింహం, సభ్యులు అవ్వారు శ్రీధర్‌బాబు, షంషుద్దీన్, ఇంద్రగంటి మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ మారాడు

(2వ పేజీ తరువాయి)

సూళ్లూరుపేట కాంగ్రెస్ సీటును ఎగరేసుకుపోయారు. దీంతో పెంచలయ్య చాలాకాలం నుండి రాజకీయంగా తెరమరుగు కావాల్సి వచ్చింది. అయితే ఇన్నేళ్ల చరిత్రలో కూడా సూళ్లూరుపేటకు నాలుగు మంచి పనులు చేసిన ఎమ్మెల్యే ఎవరంటే ఇప్పటికీ పసల పెంచలయ్యే అని చెబుతారు. వ్యక్తిగా, నాయకుడిగా అక్కడి ప్రజల్లో మంచిపేరు తెచ్చుకున్నారాయన. ఆయన అల్లుడు కె.సంజీవయ్య వైకాపాలో వున్నారు. తదుపరి అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి సూళ్లూరుపేట సీటు రేస్‌లో ఆయన ముందున్నారు. పెంచలయ్య ఇక ప్రత్యక్షంగా పోటీకి దిగకపోవచ్చు. ఆయన కూడా తన అల్లుడి టిక్కెట్‌కే ప్రయత్నించవచ్చు. పేరు, ప్రతిష్ఠలు, స్థానిక ప్రజలతో పరిచయాల దృష్టితో చూస్తే నెలవల కంటే ఇక్కడ పసల కమ్ సంజీవయ్యలే అన్నివిధాలా బెటర్!

# తన్నీ కష్టమే...

(2వ పేజీ తరువాయి)

సీమాంధ్ర వాటాకు వచ్చే జలాలు ఇక్కడి అవసరాలు తీర్చడానికే సరిపోవు. అలాంటప్పుడు చెన్నైకి నీళ్లు పంపడానికి సమస్యలెదురవుతాయి. అదీగాక రాష్ట్ర విభజన బిల్లుకు తమిళపార్టీలు మద్దతు తెలిపితే సీమాంధ్ర ప్రజలలో ఆ కసి పెరుగుతుంది. నెల్లూరు జిల్లాలో నుండే చెన్నైకి నీళ్లు వదలాలి కాబట్టి రైతులు, ప్రజలు అందుకు ఖచ్చితంగా అడ్డం పడతారు. ఇప్పటికే చిదంబరం మీద కోపంతో ఇటీవలే ఒకసారి చెన్నైకి నీటి తరలింపును అడ్డుకున్నారు. పార్లమెంటులో తెలంగాణ బిల్లును తమిళపార్టీలు వ్యతిరేకిస్తే చెన్నైకు 'తన్నీ'రు.... లేదంటే కన్నీరే! ఈ అభిప్రాయాలనే సీమాంధ్ర ఉద్యోగులు తమిళపార్టీల దృష్టికి తీసుకెళ్లనున్నారు.

# ఇక రాష్ట్రానికి గతి

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ. ఇప్పుడు హీరోగా ఆయన సీమాంధ్రను రక్షిస్తాడా? లేక కాంగ్రెస్ అధిష్టానం అనే విలన్‌లతో కలిసి సీమాంధ్రుడిని చంపేస్తారా? అనేది సస్పెన్స్‌గా మారింది.

రాష్ట్ర విభజన సీన్ క్లైమాక్స్ దశకు చేరింది. రాష్ట్ర విభజనపై వెనక్కు తగ్గేది లేదని కేంద్రం కుండబద్దలు కొట్టినట్లు చెబుతుంది. తెలంగాణ నాయకులే స్వయంగా వెళ్లి మాకు ప్రత్యేక తెలంగాణ వద్దని మొత్తుకున్నా కూడా కాంగ్రెస్ అధిష్టానం వినేటట్టులేదు. రాష్ట్ర విభజనకు అన్ని కసరత్తులు చేస్తుంది. సీమాంధ్రలోని 5కోట్లమంది జనాలు మీరు రాష్ట్రాన్ని విభజిస్తే మేం ఉరేసుకుని చస్తామని మెడలకు తాళ్లు బిగించుకున్నా... మీ చావు మీరు చావండి అనేటట్లు అధిష్టానం వుంది. ఇప్పటికే కేబినెట్ ఆమోదం అయ్యింది. రాష్ట్ర అసెంబ్లీకి తీర్మానం కాకుండా ఏకంగా బిల్లునే పంపించేటట్లుంది. పార్లమెంటులో బిల్లు పెడితే బీజేపీ మద్దతిస్తుంది కాబట్టి పాస్ అవుతుంది. తెలంగాణను అడ్డుకోవడానికి సీమాంధ్రుల వద్ద ఎలాంటి ఆయుధాలు లేవు. ఇక చివరి ఆధారం భారత రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీనే! రాజ్యాంగ నిబంధనలను తుంగలో తొక్కి సాంప్రదాయాలను విస్మరించి జరుగుతున్న రాష్ట్ర విభజనపై రాష్ట్రపతి నిర్ణయం కీలకం కాబోతుంది. అసెంబ్లీలో తీర్మానం లేకుండా ఇంతవరకు ఏ రాష్ట్ర విభజన జరగలేదు. ఇది సాంప్రదాయం, స్నేహపూర్వక వాతావరణంలో కొత్త రాష్ట్రాన్ని ఏర్పాటుచేసే పద్ధతి. దీనివల్ల ప్రజల మధ్య మనస్పర్థలు వుండవు. ప్రాంతాలు విడిపోతాయేగాని ప్రజలు విడిపోరు. కాని ఇప్పుడు చేస్తున్న ఏకపక్ష విభజన వల్ల ప్రాంతాల కంటే ముందు ప్రజలు విడిపోతున్నారు. పరస్పర శత్రువులుగా తయారవుతున్నారు. రాష్ట్ర విభజనకు రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్371(డి) ప్రతిబంధకం కానుంది. కాని కేంద్రం దానిని విస్మరించి ఆర్టికల్-3 ప్రకారమే ముందుకు పోతుంది. రాష్ట్ర విభజన విషయంలో ఇలాంటి ఉల్లంఘనలు జరిగితే అది సమైక్యతనే దెబ్బతీస్తుంది. రేపు కేంద్రంలో ఇంకో పార్టీ అధికారంలోకి వచ్చి, ఇదే విధంగా రాజకీయ ప్రయోజనాల కోసం ఇంకో రాష్ట్రాన్ని విభజించాలనుకుంటే ఇప్పట్లాగే అడ్డదారులుతొక్కే అవకాశముంది. అప్పుడు రాజ్యాంగ నిబంధనలకు విలువ వుండదు.

రాజ్యాంగానికి విరుద్ధంగా జరుగుతున్న రాష్ట్ర విభజన ప్రక్రియను అడ్డుకోగల శక్తి ఇప్పుడు రాష్ట్రపతి చేతుల్లోనే వుంది. గతంలో ఆయన కేంద్రమంత్రిగా వున్నప్పుడు తెలంగాణపై వేసిన కమిటీకి అధ్యక్షుడిగా పనిచేసారు. ఈ రాష్ట్ర పరిస్థితులు ఆయనకు పూర్తిగా తెలుసు. అదీగాక రబ్బర్‌స్టాంప్ రాష్ట్రపతి కాదు. సొంతంగా నిర్ణయాలు తీసుకోగలడు. కేంద్రంకు మెడలు వంచే రకం కాదు. కాబట్టి సీమాంధ్రుల చివరి నమ్మకం ఆయన మీదే వుంది. సీమాంధ్రకు చెందిన నేతలంతా కూడా 24వ తేదీ సాయంత్రం ఆయనను కలిసి రాష్ట్ర విభజన పరిస్థితుల గురించి వివరించారు. రాజ్యాంగ విరుద్ధంగా విభజన చేస్తున్నారని విన్నవించారు. రాజ్యాంగ నిబంధనలననుసరించి రాష్ట్ర విభజన ఉంటే రాష్ట్రపతి అడ్డుకోకపోవచ్చు. రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించేలా విభజన జరుగుతుంటే మాత్రం రాష్ట్రపతి దానికి కళ్లెం వేయడం ఖాయం.

# సింగపూర్

(2వ పేజీ తరువాయి)

డొక్కు కమాండర్ జీపుల్లో తిరుగుతున్నారు. మరి ఆ రాష్ట్రాలను కూడా సింగపూర్ లా...గా చేసుండొచ్చు కదా!

మాటలు అందరూ చెబుతారు. రాజీనామాలను తప్పించుకోవడానికి కాకమ్మ కథలు చెబుతున్నారు. మాకు పదవులే ముద్దు... సమైక్యాంధ్ర వద్దు అంటే సరిపోతుంద కదా! ఓట్లేసిన జనాన్ని పనికిమాలిన మాటలతో మోసం చేయడమెందుకు. ఇంకో ఆరునెలల తర్వాత కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉండదు. మరి ఈలోపే సీమాంధ్రను సింగపూర్ చేసేస్తారా?

PDF Compressor Free Version



# గూడూరు డివిజన్ వార్తలు

## రక్తదానం చేసి ప్రాణదాతలుకావాలి



మాట్లాడుతున్న ఎస్పీ    రక్తదానం చేస్తున్న డీఎస్పీ చౌడేశ్వరి

గూడూరులోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం నాడు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ పివియస్ రామకృష్ణ హాజరై ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లోకల్లా రక్తదానం గొప్ప దన్నారు. రక్తదానంపై అపోహలను తొల గించే దిశగా విద్యార్థులు కృషిచేయాల న్నారు. డీఎస్పీ కె.చౌడేశ్వరి మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమ న్నారు. అనంతరం పోలీసులు, పలువురు విద్యార్థులు రక్తదానం చేశారు.

ఈ కార్యక్రమంలో గూడూరు రూరల్ సిఐ వేమారెడ్డి నాయుడుపేట సిఐ రామారావు, ఎస్ఐలు షేక్ షరీఫ్, దశరథ రామరావు, మారుతీకృష్ణ, సుధాకరరావు, నాగేశ్వరరావు కళాశాల ఏఓ రామయ్య, మనపాటి రవీంద్ర బాబు, డాక్టర్ అశోక్ కుమార్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు రక్షణ కల్పించడమే పోలీస్ బాధ్యత



సభకులో ప్రసంగిస్తున్న డీఎస్పీ చౌడేశ్వరి    సభకు హాజరైన విద్యార్థులు, ఉపాధ్యాయులు

ప్రజలకు రక్షణ కల్పించడమే పోలీసుల బాధ్యతని గూడూరు డీఎస్పీ కె.చౌడేశ్వరి అన్నారు. సోమవారం పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక డిఆర్‌డబ్ల్యు కళాశాలలో ఈ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు పోలీస్‌స్టేషన్ నిర్వహణ రక్తదానంవంటి కార్యక్రమాలను నిర్వహించారన్నారు. అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుతున్నారన్నారు. 1959 అక్టోబర్ 21న భారత్-చైనా సరిహద్దు ప్రాంతాల్లో చైనా చొరబాటుదారులను ఎదుర్కొనే సమయంలో సీఆర్‌పీ జవాన్లు వీరమరణం పొందారన్నారు. సమాజంలో సంఘ వ్యతిరేక కార్యకలాపాలను అడ్డుకొనేందుకు ప్రాణాలను సైతం పణంగాపెట్టి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా బాధ్యతలు నిర్వహించేది పోలీసులేనన్నారు. ప్రజలకు సమస్యలు ఎదురైనప్పుడు అండగా నిలిచేది పోలీసు శాఖ అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐ వేమారెడ్డి, ఎస్ఐలు షేక్‌షరీఫ్, సుధాకర్, నాగేశ్వరరావు, దశరథరామారావు, మనపాటి రవీంద్రబాబు పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె కొనసాగుతూనే వుంటుంది

### జేఏసీ నాయకులు

గూడూరు ఎన్‌జీఓ హోంలో ఆదివారం రాత్రి జేఏసీ నాయకులు, సభ్యులు సమావేశం ఏర్పాటు చేశారు. సమైక్య రాష్ట్ర పరిరక్షణ వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకమరాజు మాట్లాడుతూ సమైక్య రాష్ట్రానికి సీఎం కిరణ్ కట్టుబడి ఉండటంతో పాటు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమ్మెకు తాత్కాలికంగా విరామం ప్రకటించినా సమైక్యాంధ్ర కోసం సమ్మెను మరలా కొనసాగిస్తామని అన్నారు. గత 78రోజులుగా సమ్మెను చేశా మన్నారు. సమైక్య శంఖారావంతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచుతుందని గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త డా॥ బాలచెన్నయ్య, వైఎస్సార్‌సీపీ గూడూరు నాయకులు బత్తిని విజయకుమార్ అన్నారు. ఈనెల 26వతేదీన హైదరాబాద్‌లో తమ పార్టీ ఆధ్వర్యంలో జరిగే సమైక్య శంఖారావానికి పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు పెద్దసంఖ్యలో హాజరుకావాలన్నారు.

ఈ సమావేశంలో జేఏసీ నాయకులు మస్తానయ్య, వేగూరు రాజేంద్ర, దశరథరామిరెడ్డి, కె.ఆర్.రెడ్డి, మనపాటి రవీంద్ర, నాశిన నాగులు, డా॥బాలచెన్నయ్య, బత్తిన విజయకుమార్, కె.మునిగిరీష్, మేకల రవిచంద్ర, శివకుమార్, ఓబులేసు, జక్కంరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, అరవ పార్వతమ్మ, నీలం రాజారెడ్డి మరియు జర్నలిస్టు అసోసియేషన్ గూడూరు అధ్యక్షుడు అనిమెళ్ళ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మురికివాడలపై దృష్టిసారించండి

గూడూరు పట్టణంలోని మురికివాడల అభివృద్ధిపై దృష్టిసారించాలని ఆర్డీఓ మధుసూదన్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన ఆర్డీఓ కార్యాలయంలో ఈ నెల 19న ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత వాడల్లో ఉన్న సమస్యలను గురించి సబ్‌ప్లాన్ నిధులతో చేయాల్సిన పనులపై నివేదికలను రూపొందించాలన్నారు అలాగే పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ సుశీలమ్మ, ఎస్సీ, బీసీ కార్పొరేషన్ ఈడీలు సోమయ్య, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తూర్పుపూండ్ల నుండి గూడూరుకు బస్సు సౌకర్యం కల్పించాలి

సైదాపురం మండలం తూర్పు పూండ్ల గ్రామం నుంచి గూడూరుకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ విద్యార్థులు ఆదివారం గూడూరు ఆర్టీసీ డిపో ఎదుట నిరసన వ్యక్తంచేశారు. విద్యార్థులు మాట్లాడుతూ గతంలో తూర్పు పూండ్ల నుంచి గూడూరుకు బస్సు సౌకర్యం ఉండేదని అప్పట్లో గ్రామం నుంచి సుమారు 100మందికి పైగా విద్యార్థులు నిత్యం గూడూరుకు వచ్చి పట్టణంలోని పాఠశాలలు, కళాశాలల్లో చదువుకుంటున్నారన్నారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి నుంచి ఆర్టీసీ అధికారులు గ్రామం నుంచి వచ్చే బస్సును నిలిపివేశారన్నారు. దీంతో తమ చదువులు కుంటుపడుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా స్పందించి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించి తమ చదువులు కొనసాగేలా చూడాలని కోరారు. డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు.

# కల్యాణ వైభోగం...!



నెల్లూరులోని బి.స్వామిదాస్ స్కూల్ వ్యవస్థాపకులు స్వర్గీయ బి.స్వామిదాస్ - శ్రీమతి లిల్లీల మనుమడు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ బి.నవీనాదేవి - రిటైర్డ్ లెక్చరర్ డా॥ జె.రవీంద్రప్రసాద్‌ల కుమారుడు సుజయ్ జాలాది - ప్రియదర్శిని ల వివాహం ఈ నెల 18వ తేదీ చెన్నైలోని జీవన్‌జ్యోతిమహాల్‌లో జరిగింది. నూతన వధూవరులకు 'లాయర్' శుభాకాంక్షలు.



శ్రీవెన్ ప్రింటర్స్ అధినేత నిడిముసలి సురేష్‌రెడ్డి బావమరిది, వాకాడు వాస్తవ్యులు నల్లపరెడ్డి కోదండరామిరెడ్డి - శ్రీమతి రాజేశ్వరిల కుమారుడు వెంకట హరికృష్ణారెడ్డి - శ్రావ్యల కల్యాణం ఈ నెల 17వ తేదీన పొదలకూరులోని బోగోలు కృష్ణారెడ్డి కల్యాణ మండపం నందు జరిగింది. కొత్తజంటకు 'లాయర్' శుభాకాంక్షలు.



కేంద్ర ఫిలిం సెన్సార్‌బోర్డ్ మాజీ సభ్యులు బడబాగ్ని అంజనేయరాజు - శ్రీమతి లక్ష్మీదేవిల కుమార్తె ప్రత్యూష - వెంకట కిరణ్ ల పరిణయం ఈ నెల 17వ తేదీ సుమంగళి కల్యాణ మండపంలో వైభవంగా జరిగింది. నూతన వధూవరులకు 'లాయర్' శుభాభినందనలు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి

ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు సత్వరచర్యలు చేపట్టనున్నట్లు గూడూరు తహశీల్దార్ మైత్రేయ అన్నారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా విజ్ఞప్తుల దినం నిర్వహించారు. ఈ సందర్భంగా మైత్రేయ మాట్లాడుతూ ప్రజలు అందజేసే అర్జీలకు సత్వరమే పరిష్కారం చూపేలా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. వీఆర్వోలు గ్రామాల్లో ప్రజాసమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పలు సమస్యలపై అర్జీలు ఇచ్చారు.

## నీటి సరఫరాకు అంతరాయం

### ప్రజలు దాహానికి కటకట

గూడూరు పట్టణానికి కండలేరు జలాశయం నుంచి వచ్చే నీటి సరఫరా పైపులైనుకు కండలేరు క్రాస్‌రోడ్డు వద్ద లీకేజీ ఏర్పడడంతో పలుప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని మున్సిపల్ కమీషనర్ సుశీలమ్మ తెలిపారు. లీకేజీ మరమ్మత్తులు పూర్తైన వెంటనే నీటి సరఫరాను పునరుద్ధరిస్తామన్నారు. దీంతో పట్టణంలో నీటి సరఫరా లేక ప్రజలు దాహార్తితో కటకటలాడారు.

PDF Compressor Free Version






# అభినందనలు

'నభూతో నభవిష్యత్' అన్న రీతిలో

VPR కన్వెన్షన్ సెంటర్‌ను నిర్మించి

మహానగరాలకు నెల్లూరు నగరం ఏ మాత్రం తీసిపోదని నిరూపించి,

శ్రీనివాస కల్యాణంతో సింహపురి భక్తులను భక్తిసాగరంలో ముంచి,

'శివమణి' వాయిద్యంతో ఆనందం పంచి,

ఎస్పీ బాలు సంగీత విభావరితో అమృతస్వరాల సాగరంలో ఓలలాడించి...

అన్ని వర్గాల ప్రజలకు ఈ కన్వెన్షన్ సెంటర్‌ను అంకితం గావించిన

దయార్ధ్రహృదయుడు, మెత్తని మనసున్న మంచి మనిషి,

కల్లాకపటం తెలియని స్వచ్ఛమైన మానవతా ఋషి, మా మార్గదర్శకులు

**శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారికి**

హృదయపూర్వక అభినందనలు.








**కావేరి బాలచంద్రారెడ్డి**

**కె.బి.ఆర్.కన్‌స్ట్రక్షన్స్**

నెల్లూరు.

**కావేరి గ్రీన్‌పార్క్ - కావేరి అవెన్యూ**

గొలగమూడిరోడ్డు, నెల్లూరు.


Edited, Published, Printed & owned by THUNGA SIVAPRABHATH REDDY, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at Roopa Graphics, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-THUNGA SIVAPRABHATH REDDY, Executive Editor-G.SREENIVASULU REDDY.